వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం – మనసేత్రం
Follow
పేజీలు 10
ఆదివారం, జనవరి 25, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## మహిళ కళ్ల ముందే విద్యుదాఘాతంతో భర్త, కుమారుడు మృతి

మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లాలో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. మహబూబాబాద్ మండలం బలరాంతండాలో ఓ మహిళ కళ్ల ముందే ఆమె భర్త, కుమారుడు మృతి చెందారు. కేలోత్ మదన్ తన భార్య అనిత, కుమారుడు లక్షిత్‌తో కలిసి వ్యవసాయ పొలానికి వెళ్లారు. మదన్ ట్రాక్టర్‌తో భూమిని దున్నిన అనంతరం కుమారుడితో కలిసి భోజనం చేశారు. ఆ తర్వాత కుమారుడిని పొలంలోని భార్య వద్దకు తీసుకువెళ్లేందుకు భుజాలపై ఎత్తుకుని వెళుతుండగా, బాలుడు వ్యవసాయ మోటార్ విద్యుత్తు తీగను పట్టుకున్నాడు. దీంతో ఇద్దరూ విద్యుదాఘాతానికి గురై పక్కనే ఉన్న బావిలో పడిపోయారు. కళ్ల ముందే భర్త, కుమారుడు విద్యుత్ షాక్‌కు గురై బావిలో పడిపోవడం చూసిన అనిత గట్టిగా కేకలు వేసింది. చుట్టుపక్కల రైతులు బావి వద్దకు వచ్చేసరికి ఇద్దరూ నీటిలో మునిగిపోయారు. భర్త, కుమారుడు మృతి చెందడంతో అనిత రోదనలు మిన్నంటాయి. మదన్ మృతదేహాన్ని స్థానికులు వెలికితీశారు. బాలుడి మృతదేహం కోసం గాలిస్తున్నారు.

# సింగరేణి టెండర్లన్నింటిపై విచారణకు సిద్ధం

**2014 నుంచి ఇప్పటి వరకు కాంట్రాక్టులపై సిట్‌కు అభ్యంతరం లేదు**



సైట్ విజిట్ నిబంధన భారాస పాలనలోనే అమల్లోకి వచ్చిందని స్పష్టం

కాంగ్రెస్ హయాంలో వచ్చిన టెండర్లు ఎక్కువగా భారాస నేతలకేనని వెల్లడి

హరీశ్‌రావు లేఖ రాస్తే వెంటనే చర్యలు: భట్టి విక్రమార్క

సింగరేణిని కాపాడాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పిన ఉపముఖ్యమంత్రి

హైదరాబాద్, జనవరి 25: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు సింగరేణి సంస్థలో జరిగిన అన్ని టెండర్ల కేటాయింపులపై విచారణ జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు తనకు లేఖ రాస్తే అవసరమైతే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి విచారణ చేయిస్తానని స్పష్టం చేశారు. శనివారం ప్రజాభవన్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి భట్టి మీడియాతో మాట్లాడారు. సింగరేణి టెండర్లలో సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధన పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని హరీశ్‌రావు చేస్తున్న ఆరోపణలను భట్టి ఖండించారు. ఈ నిబంధన 2018 నుంచే అమల్లో ఉందని, భారాస ప్రభుత్వ హయాంలోనే తీసుకొచ్చిన విధానమని తెలిపారు. 2018, 2021, 2023 సంవత్సరాల్లో సెంట్రల్ మైన్స్ ప్లానింగ్ అండ్ డిజైన్ ఇన్‌స్టిట్యూట్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారమే సింగరేణి ఈ నిబంధనను టెండర్లలో పొందుపరిచిందని చెప్పారు.

"సింగరేణి టెండర్లపై విచారణ చేయాలనుకుంటే కేంద్రానికి ఎందుకు లేఖ రాయాలి? 2014 నుంచి నేటి వరకు జరిగిన ప్రతీ టెండర్‌పై విచారణ చేయాలని నాకు లేఖ రాస్తే చాలు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన నుంచి తిరిగి రాగానే ఆయనతో మాట్లాడి విచారణకు ఆమోదం తీసుకుంటా" అని భట్టి తెలిపారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత గనుల్లో ఓవర్‌బర్డెన్ తొలగింపు పనుల టెండర్లు భారాస హయాంలో 20, కాంగ్రెస్ పాలనలో 5 మాత్రమే కేటాయించామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కేటాయించిన ఐదు టెండర్లలో నాలుగు భారాస నాయకులకు సంబంధించిన కంపెనీలకే దక్కినట్లు భట్టి పేర్కొన్నారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ తప్పనిసరి నిబంధన

(మిగతా 2వ పేజీలో)



# టీ-హబ్ స్టార్టప్ కేంద్రంగానే కొనసాగాలి

ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయింపుపై సీఎం రేవంత్ ఆక్షేపణ

ఇంక్యుబేషన్, ఇన్నోవేషన్‌కు మాత్రమే టీ-హబ్ వినియోగం

అమెరికా పర్యటనలో నుంచే సీఎస్‌తో సమీక్ష

అద్దె భవనాల్లోని ఆఫీసులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్న ఆదేశం

హైదరాబాద్, జనవరి 25: టీ-హబ్‌ను పూర్తిస్థాయిలో స్టార్టప్ కేంద్రంగానే కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. టీ-హబ్‌లో సబ్‌రిజిస్ట్రార్, వాణిజ్య పన్నుల శాఖ డివిజన్ కార్యాలయాలకు స్థలం కేటాయించాలన్న ప్రతిపాదనలపై ఆయన స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం శనివారం ఈ అంశంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో ఫోన్‌లో మాట్లాడారు. స్టార్టప్‌లకు ఇంక్యుబేషన్, ఇన్నోవేషన్‌కు ఉత్సాహం కల్పించే లక్ష్యంతో ఏర్పాటైన టీ-హబ్‌లో ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు ఎలాంటి స్థల కేటాయింపులు ఉండకూడదని

(మిగతా 2వ పేజీలో)

## ధరణి లొసుగులతో ప్రభుత్వ భూముల దోపిడీ



సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్‌లో అక్రమాల వెలుగు

రిజిస్ట్రేషన్ చలానా సొమ్ము దారిమళ్లింపుపై 48 మందిపై కేసులు

పైలట్ నివేదిక తర్వాత 31 జిల్లాల్లోనూ ఆడిట్‌కు నిర్ణయం

ఎవరి పాత్ర ఎంతన్నదానిపై లోతైన విచారణకు ఆదేశం: మంత్రి పొంగులేటి



సిట్ విచారణ తీరుపై

## కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్‌రావు భేటీ

ఫోన్ ట్యాపింగ్ కేసులో అడిగిన ప్రశ్నల వివరాలపై చర్చ

విచారణతో సంబంధం లేని అంశాల ప్రస్తావనపై అభ్యంతరం

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే న్యాయపోరాటం: బీఆర్ఎస్

మున్సిపల్ ఎన్నికల వ్యూహాలపై అధినేత సూచనలు

జిల్లాలు, మున్సిపాలిటీలకు ఇన్‌చార్జిల నియామకం పూర్తి

హైదరాబాద్, జనవరి 25: ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణకు హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, అసెంబ్లీలో పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు శనివారం పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌తో భేటీ అయ్యారు. ఎర్రవల్లి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో సిట్ విచారణ తీరు, అడిగిన ప్రశ్నల స్వభావాన్ని ఇద్దరు నేతలు కేసీఆర్‌కు వివరించారు. విచారణ సందర్భంగా పార్టీ ముఖ్య నేతల పర్యటనలు, మంత్రులుగా తీసుకున్న నిర్ణయాలు, పలువురు వ్యక్తుల పేర్లను ప్రస్తావిస్తూ వారితో ఉన్న సంబంధాలు, పరిచయాలపై పోలీసులు ప్రశ్నించారని కేటీఆర్, హరీశ్‌రావు తెలిపారు. పార్టీకి ఎలక్టోరల్ బాండ్ల రూపంలో విరాళాలు అందించిన సంస్థల వివరాలపై కూడా సిట్ అధికారులు ఆరా తీసినట్లు వారు పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుతో ప్రత్యక్ష సంబంధం లేని అంశాలను కూడా

(మిగతా 2వ పేజీలో)

## నాంపల్లి ఫర్నిచర్ షోరూమ్‌లో భారీ అగ్నిప్రమాదం


**బచాస్ ఫర్నిచర్ క్యాసిల్‌లో అకస్మాత్తుగా చెలరేగిన మంటలు**

గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్రారంభమై 4 అంతస్తులకు వ్యాపించిన పొగ

సెల్లార్‌లో ఆరుగురు చిక్కుకున్నట్లు అనుమానం

10 ఫైరింజన్లతో మంటల అదుపుకు ప్రయత్నాలు

రెస్క్యూ ఆపరేషన్ పర్యవేక్షించిన సీపీ సజ్జనార్






## కేటీఆర్‌ను నేరస్తుడిగా పరిగణించలేదు: మంత్రి జూపల్లి

ఫోన్ ట్యాపింగ్ దోషులను వదిలే ప్రసక్తే లేదు

చట్టబద్ధంగానే విచారణ జరుగుతోందని వ్యాఖ్య

చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి విచారణ చేయడం కొత్తేమీ కాదన్న జూపల్లి

హైదరాబాద్, జనవరి 24: ఫోన్ ట్యాపింగ్ కేసులో దోషులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ఈ వ్యవహారాన్ని రాజకీయ కక్షగా చిత్రీకరించడం పూర్తిగా తప్పని, ఫోన్ ట్యాపింగ్ అనేది అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. సచివాలయంలో మీడియాతో మాట్లాడిన

(మిగతా 2వ పేజీలో)

ఫోన్ ట్యాపింగ్‌పై దేవాలయంలో ప్రమాణానికి

## కేసీఆర్, కేటీఆర్ సిద్ధమేనా?

**ధైర్యం ఉందా అని సవాల్ విసిరిన బండి సంజయ్**

సిట్‌ను ప్రభావితం చేస్తే విశ్వసనీయత కోల్పోతుందని హెచ్చరిక

మావోయిస్టుల జాబితాలో బీఆర్ఎస్ నేతల నంబర్లు చేర్చలేదా?

కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి సింగరేణి దోపిడీ: తీవ్ర ఆరోపణ

గనుల కేటాయింపులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్

హైదరాబాద్, జనవరి 24: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్, కేటీఆర్ తమ ఛాలెంజ్‌కు సిద్ధమా? అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ సవాల్ విసిరారు. తాము ఫోన్ ట్యాపింగ్ చేయలేదని చెబుతున్న వారు దేవాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రమాణం చేసే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు దోషులు ఎవరన్నది తేల్చాల్సిన అవసరం ఉందని బండి సంజయ్ అన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు సహా అందరినీ సాక్షులుగా పిలిస్తే నిజాలు బయటపడతాయన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన వారినే సాక్షులుగా పిలవడం ఏమిటని ప్రశ్నించారు. సిట్ విచారణను

(మిగతా 2వ పేజీలో)





## సింగరేణిలో టెండర్ నిబంధనల మార్పు

సైట్ విజిట్‌కు సెల్ఫ్ డిక్లరేషన్ లేదా జియో ట్యాగింగ్

ఏసీ రూముల్లో కూర్చుని టెండర్లు వేస్తే దేశానికే నష్టం

ఉత్పత్తి ఆలస్యం వల్ల భారీ ఆర్థిక నష్టం: కిషన్‌రెడ్డి



## అమెరికాలో మంచు తుపాను

16 రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ, 8,000 విమానాలు రద్దు!

అమెరికాను ముంచెత్తుతున్న భారీ మంచు తుపాను

దాదాపు 20 కోట్ల మంది ప్రజలపై తీవ్ర ప్రభావం

16కు పైగా రాష్ట్రాల్లో స్టేట్ ఆఫ్ ఎమర్జెన్సీ విధింపు

# సింగరేణి టెండర్లన్నింటిపై విచారణకు సిద్ధం

అమలులోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు నాలుగు కంపెనీలకే టెండర్లు కేటాయించామని తెలిపారు. వీకే ఓసీ గని1 కాంట్రాక్టును శోధా కన్‌స్ట్రక్షన్స్‌కు, మందమర్రి కళ్యాణఖని ఓసీ కాంట్రాక్టును ఎక్స్‌ప్రెస్‌వే ఆర్‌వీఎస్‌ఆర్ కంపెనీకి ఇచ్చినట్లు వివరించారు. ఆర్‌జీ ఓసీ2 ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టును సీ5 ఇంజినీరింగ్‌కు, ఎస్‌ఆర్‌పీ ఓసీ2 ప్రాజెక్టును హర్ష కన్‌స్ట్రక్షన్స్‌కు కేటాయించినట్లు తెలిపారు. సృజన్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి బంధువని వస్తున్న ఆరోపణలను భట్టి ఖండించారు. శోధా కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ ఎండీ దీప్తిరెడ్డి భారాస మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి కుమార్తె అని తెలిపారు. ఉపేందర్‌రెడ్డి 2018లో కాంగ్రెస్ తరఫున గెలిచి అనంతరం భారాసలో చేరారని, ఇప్పటికీ అదే పార్టీలో కొనసాగుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డికి ఆ వ్యవహారంతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. డీజిల్ కొనుగోలు విషయంలో కూడా భారాస హయాంలోనే నిబంధనలు మార్చారని భట్టి తెలిపారు. నైనీ గనిలో మట్టి తొలగింపు పనులకు సంబంధించి డీజిల్ సరఫరా వ్యయాన్ని కాంట్రాక్టరే భరించాలని 24 జులై 2022న ఉత్తర్వులు జారీ చేశారని గుర్తు చేశారు. సింగరేణిలో గతంలో డీజిల్ సరఫరా వ్యవహారంలో పెద్ద కుంభకోణం జరిగిందని, దేశంలో ఎక్కడా లేని విధానాన్ని అక్కడ అమలు చేశారని చెప్పారు. సింగరేణి సంస్థ భవిష్యత్తు దృష్ట్యా బొగ్గు ఉత్పత్తి పెంచుకోవాల్సిన అవసరం ఉందని భట్టి పేర్కొన్నారు. గత పదేళ్లుగా కొత్త గనులు ప్రారంభించకపోవడం వల్ల ఉత్పత్తి తగ్గి, లాభాలు పడిపోయాయని అన్నారు. రాజకీయ లబ్ధి కోసం లేదా వ్యక్తిగత ప్రయోజనాల కోసం సింగరేణిపై తప్పుడు ఆరోపణలు చేయవద్దని సూచించారు. ఏవైనా అనుమానాలుంటే తనను నేరుగా అడగవచ్చని, పూర్తి వివరాలు చెప్పడానికి తాను సిద్ధంగా ఉన్నానని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.




# ధరణి లొసుగులతో ప్రభుత్వ భూముల దోపిడీ

**సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్‌లో అక్రమాల వెలుగు**

**రిజిస్ట్రేషన్ చలానా సొమ్ము దారిమళ్లింపుపై 48 మందిపై కేసులు**

**పైలట్ నివేదిక తర్వాత 31 జిల్లాల్లోనూ ఆడిట్‌కు నిర్ణయం**

**ఎవరి పాత్ర ఎంతన్నదానిపై లోతైన విచారణకు ఆదేశం: మంత్రి పొంగులేటి**



హైదరాబాద్, జనవరి 25: ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని గత ప్రభుత్వంలోని కీలక వ్యక్తులు ప్రభుత్వ భూములను కాజేశారని, పోర్టల్‌లోని లొసుగులను ఉపయోగించి రిజిస్ట్రేషన్ల చలానా సొమ్మును దారిమళ్లించారని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. అక్రమాల్లో పాల్గొన్న వారందరి బాగోతాలను బయటపెడతామని, ఎవరికీ మినహాయింపు ఉండదని స్పష్టం చేశారు. సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ ద్వారా పైలట్ ప్రాజెక్టు కింద నిర్వహించిన ఫోరెన్సిక్ ఆడిట్‌లో అనేక అవినీతి లావాదేవీలు వెలుగులోకి వచ్చాయని మంత్రి తెలిపారు. ప్రాథమిక నివేదిక పరిశీలన పూర్తయిన అనంతరం మిగిలిన 31 జిల్లాల్లోనూ ఇదే తరహా ఆడిట్ చేపడతామని వెల్లడించారు. సాగుభూముల రిజిస్ట్రేషన్ పోర్టల్‌లో చలానా సొమ్ము దారిమళ్లింపు వ్యవహారంపై ఏర్పాటు చేసిన హైలెవల్ కమిటీ సభ్యులతో శనివారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంటెలిజెన్స్ అదనపు డీజీ విజయ్‌కుమార్, కమిటీ సభ్యులు అనిశా ఎస్పీ సింధు శర్మ, సీఎమ్మార్వో ప్రాజెక్టు డైరెక్టర్ మంద మకరందు, రిజిస్ట్రేషన్ల డీఐజీ ఎం.సుభాషిణి, సైబర్ క్రైమ్ డీఎస్పీ ఎ.సంపత్, ఎన్ఐసీ ప్రతినిధి శ్రీనివాస్, హోంశాఖ సలహాదారు పి.శరత్‌కుమార్ పాల్గొన్నారు. రెవెన్యూశాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్, రిజిస్ట్రేషన్ల శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్‌గాంధీ హనుమంతు కూడా హాజరయ్యారు. ధరణి పోర్టల్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు సుమారు 35 లక్షల లావాదేవీలు జరిగినట్లు హైలెవల్ కమిటీ మంత్రికి నివేదించింది. ప్రాథమికంగా 4,848 లావాదేవీల్లో లోటుపాట్లు గుర్తించామని, 1,109 దస్తావేజులకు సంబంధించి సుమారు రూ.4 కోట్లు దారిమళ్లినట్టు వెల్లడించింది. ఈ అక్రమాల్లో ఎవరి పాత్ర ఎంత ఉందన్నదానిపై, తెరవెనుక ఎవరైనా ఉన్నారా?, రెవెన్యూ అధికారుల ప్రమేయం ఉందా? అనే అంశాలపై మంత్రి కమిటీ సభ్యులను వివరంగా ఆరా తీశారు. ప్రాథమిక నివేదికను పరిశీలించిన మంత్రి, మరింత లోతైన విచారణ చేపట్టి తుది నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే 9 జిల్లాల్లోని 35 మండలాల్లో అక్రమాలకు పాల్పడిన 48 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ, ముందుచూపు లేకుండా ధరణి పోర్టల్‌ను తీసుకురావడం వల్లే ఈ అక్రమాలకు ఆస్కారం ఏర్పడిందన్నారు. భూభారతి పోర్టల్ సాంకేతికత ద్వారా ఆడిట్ నిర్వహించి తప్పిదాలను గుర్తించామని చెప్పారు. వాస్తవాలు ఇలా ఉంటే ప్రతిపక్ష నేతలు రూ.వెయ్యి కోట్లు, రూ.పది వేల కోట్ల అవినీతి అంటూ బాధ్యతారాహిత్యంగా వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. అనంతరం డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖ నూతన డైరీని మంత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వి.విక్టర్ సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించిన పొంగులేటి, సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన మాట్లాడుతున్న భాష సరికాదని తీవ్రంగా వ్యాఖ్యానించారు.

# నాంపల్లి ఫర్నిచర్ షోరూమ్‌లో భారీ అగ్నిప్రమాదం

హైదరాబాద్, జనవరి 24: నాంపల్లి ప్రాంతంలోని బచాస్ ఫర్నిచర్ క్యాసిల్ భవనంలో శనివారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. నాలుగు అంతస్తుల భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగాయి. కొద్ది సేపటిలోనే మంటలు తీవ్రరూపం దాల్చి భవనం అంతటా దట్టమైన పొగ వ్యాపించింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు 10 ఫైరింజన్లతో ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. భారీ క్రేన్లను కూడా రంగంలోకి దించారు. భవనంలోకి ప్రవేశించడం కష్టంగా మారడంతో ఆధునిక పరికరాలతో సహాయక చర్యలు చేపట్టారు. ఈ అగ్నిప్రమాదంలో మొత్తం ఆరుగురు భవనంలో చిక్కుకున్నట్టు అధికారులు అనుమానిస్తున్నారు. సెల్లార్‌లో పనిచేస్తున్న వాచ్‌మెన్ కుటుంబానికి చెందిన ఇద్దరు పిల్లలు, మరో కుటుంబానికి చెందిన నలుగురు అక్కడే ఉన్నట్టు సమాచారం. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో పిల్లల తల్లిదండ్రులు యాదమ, లక్ష్మి బయటకు వెళ్లినట్లు తెలుస్తోంది. అఖిల్ (11), ప్రణీత్ (7) ఆచూకీ ఇంకా తెలియరాలేదు. భవనంలో పనిచేస్తున్న మూడు కుటుంబాల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. చిక్కుకున్న వారి కోసం ప్రత్యేక రెస్క్యూ బృందాలు శోధన కొనసాగిస్తున్నాయి. భవనంలోకి రోబోను పంపి పరిస్థితిని అంచనా వేస్తూ సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద తీవ్రత దృష్ట్యా భవనం పరిసర ప్రాంతాలను పోలీసులు ఖాళీ చేయించారు. దట్టమైన పొగతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఘటనాస్థలిలో అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచి వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, అగ్నిమాపక శాఖ డీజీ ఘటనాస్థలిని పరిశీలించి సహాయక చర్యలను పర్యవేక్షించారు. హైడ్రా, విపత్తు నిర్వహణ బృందాలు పోలీసులతో కలిసి ప్రమాదాన్ని నియంత్రించే పనిలో నిమగ్నమయ్యాయి. మంటల తీవ్రతను పెంచే వస్తువులను స్థానికుల సహకారంతో తొలగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.





## సింగరేణిలో టెండర్ నిబంధనల మార్పు

### ఉత్పత్తి ఆలస్యం వల్ల భారీ ఆర్థిక నష్టం: కిషన్‌రెడ్డి

కొత్తగూడెం, జనవరి 24 : సింగరేణి సంస్థలో టెండర్ విధానాలకు సంబంధించి నిబంధనలను మార్చనున్నట్లు కేంద్రమంత్రి, బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. సెల్ఫ్ డిక్లరేషన్ సర్టిఫికెట్ లేకపోతే జియో ట్యాగింగ్ ద్వారా సైట్ విజిట్ చేసినట్టు నిరూపించేలా రెండు విధాలుగా నిబంధనలు రూపొందించవచ్చని ఆయన తెలిపారు. సింగరేణిలో తప్పకుండా నూతన సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కోల్‌బెల్ట్ పర్యటనలో భాగంగా శనివారం కొత్తగూడెంలోని సింగరేణి ఇల్లెందు అతిథి గృహంలో అధికారులు, కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించిన అనంతరం కిషన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. సైట్ విజిట్ తప్పనిసరి నిబంధనగా ఉండాలని, ఆ సర్టిఫికెట్‌ను సింగరేణి యాజమాన్యమే జారీ చేయాలని అన్నారు. కోల్ ఇండియాలో కూడా ఇదే విధానం అమలులో ఉందని పేర్కొన్నారు. కొన్ని కంపెనీలు ఏసీ గదుల్లో కూర్చొని భూమి పరిస్థితులు, అడవులు, గుట్టలు, నదులు, రోడ్డు మార్గాలు, విద్యుత్ సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించకుండా టెండర్లు వేస్తున్నాయని కిషన్‌రెడ్డి విమర్శించారు. ఫలితంగా టెండర్ దక్కిన తర్వాత పనులు ఆలస్యమై, మూడు నుంచి ఐదేళ్లలో పూర్తవాల్సిన ఉత్పత్తి పదేళ్లయినా జరగకపోవడం వల్ల దేశానికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లుతోందన్నారు. సింగరేణి ఖర్చును ఏ విధంగా తగ్గించుకోవచ్చన్న అంశంపై ఆరు నెలల క్రితమే కేంద్ర ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసి నివేదికను సింగరేణి యాజమాన్యానికి అందజేసిందని తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా తీసుకున్న నిర్ణయాలను అధికారులు తనకు వివరించారని చెప్పారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సింగరేణిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. సింగరేణికి జెన్‌కో నుంచి పెద్ద మొత్తంలో బకాయిలు ఉన్నాయని, ఈ విషయంపై ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని కిషన్‌రెడ్డి తెలిపారు. కోల్ ఇండియా, సింగరేణి సంస్థల లాభాలను కేంద్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు వినియోగించుకోవడం లేదని, ఆయా సంస్థల అభివృద్ధికే ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. సింగరేణికి కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా బొగ్గు నిక్షేపాలపై అన్వేషణ చేపట్టి, నూతన ప్రాజెక్టుల ఏర్పాటుకు కేంద్రం సిద్ధంగా ఉందని తెలిపారు. సింగరేణిలో కొత్త ఉద్యోగుల భవిష్యత్ కోసం నూతన గనులు ప్రారంభించాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా చర్యలు తీసుకుంటామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## అమెరికాలో మంచు తుపాను

### 16 రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ, 8,000 విమానాలు రద్దు!

అమెరికా చరిత్రలోనే అత్యంత తీవ్రమైన మంచు తుపానుల్లో ఒకటి దేశాన్ని అతలాకుతలం చేస్తోంది. టెక్సాస్ నుంచి న్యూ ఇంగ్లాండ్ వరకు సుమారు 2,000 మైళ్ల విస్తీర్ణంలో ఈ తుపాను ప్రభావం చూపుతుండటంతో అగ్రరాజ్యం గజగజ వణికిపోతోంది. దాదాపు 20 కోట్ల మందికి పైగా ప్రజలు శీతల వాతావరణం, మంచు హెచ్చరికల నీడలో జీవిస్తున్నారు. పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వాషింగ్టన్ డీసీతో పాటు అలబామా, జార్జియా, కెంటకీ, న్యూయార్క్, టెక్సాస్ సహా 16కు పైగా రాష్ట్రాలు ఇప్పటికే 'స్టేట్ ఆఫ్ ఎమర్జెన్సీ'ని ప్రకటించాయి. ఆర్కిటిక్ ప్రాంతం నుంచి పోలార్ వోర్టెక్స్ కారణంగా దూసుకొస్తున్న అతి శీతల గాలులు, శక్తివంతమైన తుపాను వ్యవస్థతో కలవడంతో ఈ విపత్కర పరిస్థితి ఏర్పడింది. దీని ఫలితంగా దేశంలోని తూర్పు భాగమంతా భారీ హిమపాతం, గడ్డకట్టే వర్షం (ఫ్రీజింగ్ రెయిన్), స్లీట్ (మంచుతో కూడిన వర్షం)తో అల్లకల్లోలంగా మారింది. ముఖ్యంగా సదరన్ ప్లెయిన్స్, లోయర్ మిసిసిపీ వ్యాలీ, టెన్నెస్సీ వ్యాలీ, ఆగ్నేయ రాష్ట్రాల్లో కొన్నిచోట్ల "విపత్తు స్థాయి"లో మంచు పేరుకుపోయే ప్రమాదం ఉందని జాతీయ వాతావరణ సేవల విభాగం (ఎన్‌డబ్ల్యూఎస్) హెచ్చరించింది. "ఇది చాలా తీవ్రమైన తుపాను" అని యూఎస్ వెదర్ ప్రిడిక్షన్ సెంటర్ వాతావరణ శాస్త్రవేత్త జాకబ్ ఆషర్‌మాన్ అభివర్ణించారు. ఈ మంచు తుపాను కారణంగా దేశవ్యాప్తంగా జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. విమాన ప్రయాణాలపై తీవ్ర ప్రభావం పడింది. ఫ్లైట్ అవేర్ డేటా ప్రకారం, ఈ వారాంతంలో (శని, ఆదివారాలు) ఇప్పటివరకు 8,000కు పైగా విమానాలను రద్దు చేశారు. డెల్టా, అమెరికన్, యునైటెడ్ ఎయిర్‌లైన్స్ వంటి ప్రధాన సంస్థలు ప్రయాణ హెచ్చరికలు జారీ చేసి, టికెట్ మార్పు రుసుములను రద్దు చేశాయి. ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఏఏ) కూడా టెక్సాస్ నుంచి ఈశాన్య రాష్ట్రాల వరకు పలు విమానాశ్రయాల్లో కార్యకలాపాలు నిలిచిపోవచ్చని హెచ్చరించింది. మంచు ప్రభావం కేవలం ప్రయాణాలకే పరిమితం కాలేదు. గడ్డకట్టే వర్షం కారణంగా విద్యుత్ తీగలపై అంగుళం మందం వరకు మంచు పేరుకుపోయే ప్రమాదం ఉంది. దీనివల్ల విద్యుత్ లైన్లు తెగిపోయి, చెట్లు కూలిపోయి సుదీర్ఘకాలం పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టెక్సాస్‌లో ఇప్పటికే దాదాపు 20,000 మంది, ఓక్లహోమా, ఆర్కాన్సాస్‌లలో వేలాది మంది విద్యుత్ లేకుండా ఇబ్బందులు పడుతున్నారు. 2021 నాటి విద్యుత్ సంక్షోభం నుంచి పాఠాలు నేర్చుకున్నామని, ఈసారి విద్యుత్ గ్రిడ్‌ను సిద్ధంగా ఉంచామని టెక్సాస్ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. ఫెడరల్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ (ఫెమా) దాదాపు 30 సహాయక బృందాలను సిద్ధంగా ఉంచింది. ఆహారం, దుప్పట్లు, జనరేటర్లను కీలక ప్రాంతాలకు తరలించింది. పలు రాష్ట్రాల్లో నేషనల్ గార్డ్ దళాలను మోహరించారు. వాషింగ్టన్ డీసీ మేయర్ మురియల్ బౌజర్ మాట్లాడుతూ, "మేము అధికారికంగా స్నో ఎమర్జెన్సీ, స్టేట్ ఆఫ్ ఎమర్జెన్సీని ప్రకటించాం" అని తెలిపారు. చికాగోలో పాఠశాలలకు సెలవులు ప్రకటించగా, లూసియానాలో కార్నివాల్ పరేడ్‌లు, నాష్‌విల్లేలో పలు కార్యక్రమాలు రద్దయ్యాయి.

## టీ-హబ్ స్టార్టప్ కేంద్రంగానే కొనసాగాలి

సీఎం స్పష్టం చేశారు. అలాంటి ప్రతిపాదనలు ఉంటే వెంటనే విరమించుకోవాలని అధికారులకు సూచించారు. టీ-హబ్ ఉద్దేశానికి భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అద్దె భవనాల్లో పనిచేస్తున్న కార్యాలయాలను అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ భవనాలకు తరలించాలని సీఎం సూచించారు. టీ-హబ్‌ను ప్రత్యామ్నాయంగా వినియోగించాలన్న ఆలోచన సరైంది కాదని పేర్కొన్నారు. అయితే టీ-హబ్‌లో కొన్ని విభాగాల్లో ప్రస్తుతం స్థలం ఖాళీగా ఉండటంతో అక్కడ ఇతర ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయాలన్న ఆలోచన అధికారులు చేసినట్టు సమాచారం. సాధారణంగా టీ-హబ్‌లో స్థాపితమయ్యే స్టార్టప్‌లు తమ ఆవిష్కరణలు కార్యరూపం దాల్చిన తర్వాత సొంత కార్యాలయాలకు మారుతుండగా, అదే సమయంలో కొత్త స్టార్టప్‌లు ప్రవేశిస్తుంటాయి. ఈ కారణంగా కొన్ని సందర్భాల్లో తాత్కాలికంగా ఖాళీ స్థలం ఏర్పడుతున్నట్టు అధికారులు వివరించారు. అయితే ఖాళీగా ఉందన్న కారణంతో ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాన్ని కేటాయిస్తే టీ-హబ్ యొక్క మూల లక్ష్యం దెబ్బతింటుందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిసింది. స్టార్టప్‌లకు నిరంతరంగా అవకాశాలు కల్పించే కేంద్రంగా టీ-హబ్‌ను కొనసాగించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా సీఎం స్పష్టంగా పేర్కొన్నారు.

## సిట్ విచారణ తీరుపై కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్‌రావు భేటీ

విచారణలో భాగంగా ప్రశ్నించడంపై ఈ భేటీలో చర్చ జరిగినట్లు సమాచారం. భవిష్యత్తులోనూ ఇదే తరహాలో సంబంధం లేని విషయాలను ప్రస్తావిస్తూ విచారణల పేరిట ప్రభుత్వం హడావుడి చేసి గందరగోళం సృష్టించే ప్రయత్నాలు చేయవచ్చన్న అభిప్రాయాన్ని కేసీఆర్ వ్యక్తం చేసినట్లు తెలిసింది. సిట్ విచారణకు సహకరిస్తూనే, పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే న్యాయ పోరాటానికి కూడా సిద్ధంగా ఉండాలన్న అభిప్రాయం ఈ సమావేశంలో వ్యక్తమైనట్లు సమాచారం. పార్టీ పరంగా అన్ని అంశాలను చట్టపరంగా ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలపై కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, మున్సిపల్ ఎన్నికల సన్నాహాలపై కూడా కేసీఆర్ కీలక సూచనలు చేశారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాల వారీగా కీలక నేతలతో సమావేశాలు నిర్వహించిన కేటీఆర్, హరీశ్‌రావు ఎన్నికల వ్యూహం, రిజర్వేషన్లకు అనుగుణంగా అభ్యర్థుల ఎంపిక, ప్రచార విధానం, అవసరమైన చోట ఇతర పార్టీల నుంచి చేరికలపై దిశా నిర్దేశం చేసిన విషయం కేసీఆర్‌కు వివరించారు. మున్సిపల్ ఎన్నికలను పార్టీ పరంగా సమర్థంగా పర్యవేక్షించేందుకు జిల్లాలు, మున్సిపాలిటీల వారీగా ఇన్‌చార్జిలను నియమించాలని కేసీఆర్ ఆదేశించారు. పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలకు మున్సిపాలిటీల వారీగా పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించనున్నారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించడంతో పాటు నాయకులు, కేడర్ మధ్య క్షేత్రస్థాయిలో సమన్వయం కోసం ఇన్‌చార్జిలు పనిచేయనున్నారు. కేసీఆర్‌తో ఎర్రవల్లిలో భేటీ అనంతరం శనివారం రాత్రి హైదరాబాద్‌లో కేటీఆర్, హరీశ్‌రావు కొందరు పార్టీ ముఖ్య నేతలతో మరోసారి సమావేశమయ్యారు. మున్సిపాలిటీల వారీగా నియమించాల్సిన ఇన్‌చార్జిల జాబితాపై కసరత్తు పూర్తి చేసి, ఆ జాబితాను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విడుదల చేశారు.

## కేటీఆర్‌ను నేరస్తుడిగా పరిగణించలేదు: మంత్రి జూపల్లి

మంత్రి జూపల్లి... ఈ కేసులో ప్రజాస్వామ్య పద్ధతిలో, నిష్పక్షపాతంగా దర్యాప్తు జరుగుతోందని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌లో పాత్రధారులు ఎవరు? దీని వెనుక సూత్రధారులు ఎవరు? అన్నది ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల పన్నుల డబ్బుతో నడిచే విజిలెన్స్, భద్రతా వ్యవస్థలను దుర్వినియోగం చేయడం దిగజారుడుతనమేనని వ్యాఖ్యానించారు. గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన చర్యలను చూస్తూ ఊరుకోవాలా? దర్యాప్తే చేయకూడదా? అని ఆయన ప్రశ్నించారు. ఈ కేసులో ఎవరినీ లక్ష్యంగా చేసుకుని చర్యలు తీసుకోవడంలేదని, పూర్తిగా చట్టబద్ధంగానే విచారణ సాగుతోందని మంత్రి స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందని అప్పట్లోనే వి.ప్రకాశ్ అనే వ్యక్తి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా తన ఫోన్ ట్యాప్ అయినట్టు గతంలో వెల్లడించిన విషయాన్ని ప్రస్తావించారు. ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి కూడా ఇదే విషయం చెప్పారని అన్నారు. మాజీ గవర్నర్ తమిళసై సౌందరరాజన్ ఫోన్ కూడా ట్యాపింగ్‌కు గురైందన్న ఆరోపణలు అప్పట్లో వచ్చాయని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్ సహా మరికొందరు కూడా తమ ఫోన్లు ట్యాప్ అయి ఉండొచ్చని అంగీకరించారని జూపల్లి తెలిపారు. కేటీఆర్‌కు కేవలం 160 సీఆర్పీసీ కింద మాత్రమే నోటీసులు ఇచ్చారని, ఆయనను నేరస్తుడిగా పరిగణించలేదని మంత్రి స్పష్టం చేశారు. సాక్షిగా సమాచారం కోసం మాత్రమే విచారణకు పిలిచామని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించిన కోదండరామ్‌ను కూడా గతంలో అక్రమంగా అరెస్ట్ చేసిన ఉదంతాన్ని గుర్తు చేస్తూ... చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి విచారణ చేయడం కొత్త విషయం కాదన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావుపై కూడా మంత్రి ప్రశ్నలు సంధించారు. కీలక సమయంలో ఆయన అమెరికాకు ఎందుకు వెళ్లారని నిలదీశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు తిరిగి భారత్‌కు వచ్చారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల్లో మార్పులకు అనేక కారణాలున్నాయని, వాటిపై కూడా సమగ్రంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు.

## కేటీఆర్‌ను నేరస్తుడిగా పరిగణించలేదు: మంత్రి జూపల్లి

ప్రత్యక్షంగా, పరోక్షంగా మంత్రులు ప్రభావితం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సిట్‌కు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని, ప్రభుత్వ ఒత్తిడికి లొంగితే సిట్ అధికారుల విశ్వసనీయత దెబ్బతింటుందని హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ చేయలేదని చెబుతున్న కేసీఆర్, కేటీఆర్‌లో ఇంకా అహంకారం తగ్గలేదని బండి సంజయ్ విమర్శించారు. మావోయిస్టుల జాబితాలో హీరోయిన్లు, వ్యాపారులతో పాటు బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేల ఫోన్ నంబర్లను చేర్చింది నిజం కాదా అని నిలదీశారు. చివరకు కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లను కూడా ఆ జాబితాలో చేర్చి ట్యాపింగ్ చేయించలేదా అని ప్రశ్నించారు. సింగరేణి అంశంపై కూడా బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి సింగరేణి సంస్థను దోచుకుంటున్నాయని ఆరోపించారు. గతంలో కేసీఆర్ కుటుంబమే దోపిడీ చేస్తే, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో మంత్రులు, దళారులు అదే పనిలో ఉన్నారని వ్యాఖ్యానించారు. అందుకే ఒకరి అవినీతిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ అవినీతిపై బీఆర్ఎస్ కేంద్రానికి లేఖ రాస్తే, బీఆర్ఎస్ అవినీతిపైనా విచారణ జరపాలన్న ఉపముఖ్యమంత్రి భట్టి వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ రెండు పార్టీల దోపిడీపైనా సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు. 2014 నుంచి ఇప్పటి వరకు సింగరేణిలో గనుల కేటాయింపులు, జరిగిన దోపిడీపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. తెలంగాణలో జరిగిన దోపిడీపై ప్రశ్నిస్తే గుజరాత్‌ను ఎందుకు లాగుతున్నారని బండి సంజయ్ ప్రశ్నించారు. సింగరేణి కార్మికుల పోరాటాలతో తెలంగాణ సాధిస్తే, ఉమ్మడి రాష్ట్రంతో పోలిస్తే ఇప్పుడు ఎక్కువగా గనుల దోపిడీ జరుగుతోందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో సింగరేణిని ఆయన కుటుంబమే దోచుకుందని, ఆ సొమ్ముతోనే బీఆర్ఎస్ పార్టీని నడిపించారని ఆరోపించారు. రూ.42 వేల కోట్ల సింగరేణి నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి సంస్థను అప్పుల పాల్జేసిందని మండిపడ్డారు. ఎన్నికల ముందు లాభాల్లోకి తీసుకువస్తామంటూ చెప్పి, అధికారంలోకి వచ్చాక సింగరేణి సొమ్మును వేరే దారులకు మళ్లించడం పరిపాటిగా మారిందన్నారు. సింగరేణి ప్రజలు, కార్మికులు కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండింటి తీరును చూసి అసహ్యించుకుంటున్నారని చెప్పారు. రెండు పార్టీలు తోడు దొంగలేనని, ఒకరి భాగోతాన్ని మరొకరు బయటపెడతామని హెచ్చరించుకుంటూ రాజకీయాలు చేస్తున్నాయని బండి సంజయ్ ఎద్దేవా చేశారు.





# మహిళా పోరాటాలను ఆవిష్కరించిన 'ఐద్వా'

## వెట్టి, స్త్రీ విముక్తి, భూ పోరాటాల చిత్రమాలికల ఎగ్జిబిషన్...

## ప్రారభించిన ఐద్వా ప్రధాన కార్యదర్శి మరియం ధావలే...

సికింద్రాబాద్, జనవరి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కొంగు నడుం కు కట్టి, కొడవళ్లు చేతబట్టి.. వెట్టి చాకిరి, స్త్రీ విముక్తి. భూపోరాటాల నుంచి నేడు స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలను అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఫోటో ఎగ్జిబిషన్ ఆవిష్కరించింది. జనవరి 25 నుంచి 28 వరకు నాలుగు రోజుల పాటు హైదరాబాద్లోని బస్ భవన్ గ్రౌండ్లో జరుగనున్న ఐద్వా 14 వ జాతీయ మహాసభలను పురస్కరించుకుని శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను ఆ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే ప్రారంభించారు. ఆర్ట్ ఎగ్జిబిషన్ హాల్ను. ఐద్వా కోశాధికారి ఎస్. పుణ్యవతి, సాయుధ పోరాటాల చిత్రమాలిక హాల్ను సుధా సింధూరన్ ప్రారంభించారు. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం నుంచి నేటి వరకు చిత్రమాలికలు మహిళా పోరాటాల్ని గుర్తు చేశాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై కొనసాగుతున్న వివక్ష, దాడులు, చట్టబద్ధంగా వారికి రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన, సుప్రీంకోర్టు నిర్దేశించిన సమాన పనికి సమాన వేతనం, వితంతు పెన్షన్లు. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లు తదితర అంశాలపై మహాసభలో చర్చించి తీర్మాణాలు చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 33 శాతం మహిళా రిజర్వేషన్ చట్టం అమలులో ఘోరంగా విఫలమైందనీ, వెంటనే చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రం కల్పించాలన్నారు. బీజేపీ అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో, దేశంలో స్త్రీలపై సాంస్కృతిక దాడి ఎక్కువైందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల వస్త్రదారణ కేంద్రంగా జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి టీచర్, రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. అరుణ జ్యోతి, ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, సహాయ కార్యదర్శులు కె. ఎన్. ఆశాలత, బుగ్గవీటి సరళ పాల్గొన్నారు.



## శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ దర్శన భాగ్యంతో ప్రతి ఇంటికి ఆనందం, ఐశ్వర్యం చేకూరాలి

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ...

కుత్బుల్లాపూర్ జనవరి 24( వాయిస్ టుడే): 126 – జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట కొండపై శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన 55వ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం జరిగిన శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిమాన్విత శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ దర్శన భాగ్యంతోప్రతి ఇంటికి ఆనందం, ఐశ్వర్యం చేకూరాలని అన్నారు. బ్రహ్మోత్సవాలలో స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి సౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, దేవాలయ కమిటీ డైరెక్టర్లు వేణు గౌడ్, రవీందర్, సంజీవ్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రాజు, మహిళా నాయకురాలు ఇందిరాగౌడ్, సీనియర్ నాయకులు విఠల్, దాసు, బాబు గౌడ్, బండ మహేందర్, బ్రహ్మానంద చారి, మల్లేష్ గౌడ్, మెట్ల శ్రీను, ప్రభాకర్, వెంకటేష్, జైహింద్, రాజు, పాపులు గౌడ్, అంజయ్య, శ్రీను, నాగరాజు, జయకృష్ణ, మనోజ్, బిఎస్ఆర్ నాని, సాజిద్, గిరి, హనుమంత్, రాము, చంద్రశేఖర్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## చిత్తారమ్మ జాతర వాల్ పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ శంభీపూర్ కృష్ణ



కుత్బుల్లాపూర్ జనవరి 24( వాయిస్ టుడే): హైదరాబాద్ నగరంలో అంగరంగ వైభవంగా నిర్వహించే జాతర్లలో ఒకటైన గాజులరావారం చిత్తారమ్మ దేవి జాతర ను పురస్కరించుకొని సీనియర్ నాయకులు తెలంగాణ సాయి ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన వాల్ పోస్టర్ ను మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మరియు దుండిగల్ మున్సిపల్ మాజీ చైర్మన్ శంభీపూర్ కృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు.



## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

కుత్బుల్లాపూర్ జనవరి 24(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో పండగ వెంకటేష్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన నాయకులకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి, సాదు యాదవ్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, శివారెడ్డి, నరసింహారెడ్డి, రాజు చారి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే శ్రీ గణేష్ రిలే నిరహార దీక్షకు రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్ సంఘీభావం

సికింద్రాబాద్, జనవరి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం నామినేటెడ్ వ్యవస్థను రద్దు చేసి వెంటనే కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలనే డిమాండ్ తో గత 4 రోజులుగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేస్తున్న రిలే నిరహార దీక్షకు శనివారం 5 వ రోజు రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్ దీక్షా శిబిరానికి హాజరై తన సంఘీభావాన్ని తెలియజేశారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపట్టిన రిలే నిరహార దీక్ష విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ విలీనం అంశాన్ని రాహుల్ గాంధీ తో చర్చించి, పార్లమెంటులో ప్రస్తావించి, కంటోన్మెంట్ ప్రజల డిమాండ్ ను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. తన దీక్షకు సంఘీభావం తెలిపి విలీనం అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావిస్తా అని కంటోన్మెంట్ ప్రజలకు హామీ ఇచ్చిన అనీల్ కుమార్ యాదవ్ కి ఎమ్మెల్యే శ్రీగణేష్ నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

## విశిష్ట సేవలందించిన పలువురికి తీయలాజికల్ రీసెర్చ్ ఓపెన్ యూనివర్సిటీ డాక్టరేట్స్

### ఘనంగా తీయలాజికల్ రీసెర్చ్ ఓపెన్ యూనివర్సిటీ స్నాతకోత్సవం




సికింద్రాబాద్, జనవరి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): సమాజంలో విశిష్టమైన సేవలు అందిస్తూ వివిధ రంగాల్లో తమకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించిన పలువురు ప్రముఖులకు తీయలాజికల్ రీసెర్చ్ ఓపెన్ యూనివర్సిటీ హైదరాబాద్ (యూనివర్సిటీ ఆఫ్ బెర్కిలీ అనుబంధ సంస్థ) గౌరవ డాక్టరేట్ అవార్డులు ప్రదానం చేశారు. ఈ మేరకు శనివారం కేపీహెచ్బీ కాలనీ, వైష్ణవి గార్డెన్స్లో తియోలాజికల్ రీసెర్చ్ ఓపెన్ యూనివర్సిటీ -- హైదరాబాద్ ఆధ్వర్యంలో ఘనంగా స్నాతకోత్సవం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ జడ్జి డా. మధు సుధన్ రావు, ప్రముఖ కమెడియన్ డా. గురు స్వామి, సీనియర్ సుప్రీం కోర్టు అడ్వకేట్ డా. ఏ.వి. స్వామి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. దీపక్ ఫ్రాన్సిస్, కరస్పాండెంట్ మేరీ లు విశిష్ట అతిథులు గా హాజరై డొల్లు వాగ్దేవికి గౌరవ డాక్టర్ ప్రధానం చేశారు. ఈ డాక్టరేట్ ను లీడర్?షిప్ ఎక్సలెన్స్ ఽ ఎంటర్?ప్రెన్యూర్ విజన్ కార్పొరేట్ నాయకత్వం వ్యవస్థాపకత అనే అంశంపై రీసెర్చ్ మరియు ఐటీ శిక్షణలో 25o సంవత్సరాలు పూర్తి చేసుకున్న సీనియర్ లీడర్. డిజిటల్ వ్యూహం, ఎన్ఎల్పి–ఆధారిత నాయకత్వ అభివృద్ధి, వ్యాపార స్కేలింగ్?లో నిపుణులు. శిక్షణ ఆవిష్కరణ, నాయకత్వ నైపుణ్యం, వ్యవస్థాపక దృష్టి, కోవిడ్ యుగ పరివర్తనలు, డిజిటల్ పరివర్తన, వ్యాపార వృద్ధి ద్వారా సంస్థలకు మార్గనిర్దేశం చేయడం ద్వారా గుర్తింపు పొందారు. వారు సమాజానికి అందించిన అపూర్వ సేవలను గుర్తిస్తూ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అవార్డును యూనివర్సిటీ ప్రతినిధుల తో పాటు గౌరవ డాక్టరేట్ సర్టిఫికేట్?ను అధికారికంగా అందజేశారు. ఈ వేడుకకు విద్యావేత్తలు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చలో బాలాపూర్ ధర్మ రక్షణ సభ కార్యక్రమానికి బయలుదేరిన కుత్బుల్లాపూర్ డివిజన్ హిందూ బంధువులు

కుత్బుల్లాపూర్ జనవరి 24(వాయిస్ టుడే): చలో బాలాపూర్ ధర్మ రక్షణ సభ కార్యక్రమానికి బయలుదేరిన కుత్బుల్లాపూర్ డివిజన్ హిందూ బంధువులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. హిందూ ఐక్యతను చాటుతూ, ఉత్సాహభరిత నినాదాలతో కుత్బుల్లాపూర్ నుంచి బాలాపూర్ దిశగా శాంతియుతంగా కానీ గంభీరంగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా హిందూ సమాజం ఏకతాటిపై నిలబడి ధర్మ పరిరక్షణకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమం అంతటా భక్తి, శక్తి, ఐక్యత స్పష్టంగా కనిపించాయి.

ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, మాదవులు,వరాల మహేష్, నల్ల జై శంకర్ గౌడ్, కంది శ్రీరాములు, రమేష్ వేముల, పులి బలరాం, మనీష్, శ్యామ్ రెడ్డి, విఠల్ తదితర ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. హిందూ సమాజ ఐక్యతే ధర్మ రక్షణకు మూలమని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరింత బలంగా నిర్వహిస్తామని పాల్గొన్న నాయకులు తెలిపారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 2 లక్షల ఆర్థిక సాయం

కుత్బుల్లాపూర్ జనవరి 24( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద మంజూరు చేయించిన రూ. 2,00,000/- (రెండు లక్షల రూపాయల) విలువైన ( ఎల్ఓసి) చెక్కును బాధితులు చింతల శ్రీనివాసరావు కు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ అందజేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ, బంటి తదితరులు పాల్గొన్నారు.



## కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపడుతున్న దీక్షకు సంఘీభావం తెలిపిన కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జనవరి 24(వాయిస్ టుడే): కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసి లో విలీనం చేయాలన్న డిమాండ్ తో ఐదు రోజులుగా దీక్ష నిర్వహిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ మద్దతు తెలిపారు. శ్రీగణేష్ చేపడుతున్న దీక్షా శిబిరం వద్దకు వెళ్లిన కూన శ్రీశైలం గౌడ్ .. తన సంఘీభావని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటోన్మెంట్ ను జిహెచ్ఎంసిలో విలీనం చేయాలన్న డిమాండ్ న్యాయ సమ్మతమైనదన్నారు. కంటోన్మెంట్లో నివసిస్తున్న ప్రజలకు సకాలంలో ఇంటి అనుమతులు, తాగు నీరు, రోడ్లు, డ్రైనేజీ తదితర కనీస మౌలిక వసతులకు పొందాలంటే ఇబ్బందులు పడాల్సిన పరిస్థితిలో ఏర్పడ్డాయి అన్నారు, కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి జిహెచ్ఎంసిలో కంటోన్మెంట్ నియోజకవర్గానికి జిహెచ్ఎంసిలో విళినం చేయాలను డిమాండ్ చేశారు. ఒకప్పుడు నగరానికి శివారులో కంటోన్మెంటు ఉండేదని, ఇప్పుడు నగర విస్తరణతో జిహెచ్ఎంసిలో భాగమైందన్నారు. కంటోన్మెంట్ను జిహెచ్ఎంసి లో విలీనం చేసే వరకు జరిగే పోరాటంలో, నా సంపూర్ణ మద్దతు ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ కూడా అండగా ఉంటుందన్నారు...



## ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు సొంటి రెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన వసంత పంచమి వేడుకలు

కుత్బుల్లాపూర్ జనవరి 24( వాయిస్ టుడే): వసంత పంచమి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గము గాజుల రామారం డివిజన్ చిత్తారమ్మ దేవి నగర్ నందలి ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి సతీసమేతంగా హోమం మరియు ఉచిత అక్షరాభ్యాసానికి శ్రీకారం చుట్టారు. వేద పండితుల ఆధ్వర్యంలో తమ తల్లిదండ్రులు చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి అక్షరాభ్యాసం చేయించుకున్న ప్రతి తల్లిదండ్రులకు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల వైస్ చైర్మన్ శ్రీమతి సొంటి రెడ్డి చైతన్య రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, చిన్నారులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యువతకు వ్యాయామం అవసరం...

## సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్



సికింద్రాబాద్, జనవరి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): యువత శారీరక, మానసిక వికాసాన్ని కలిగి ఉండాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ సూచించారు. ఈ మేరకు శనివారం నామాలగుండు ప్రాంతంలో కొత్తగా నెలకొల్పిన 'జే. ఎన్. ఫిట్ అండ్ జిమ్ ' ను పద్మారావు గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధునాతన జిమ్ లకు సికింద్రాబాద్ కేంద్రంగా మారుతోందన్నారు. నిర్వాహకుడు శ్రీకాంత్, యువ నేత రామేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**సమ్మక్కకు ప్రత్యేక పూజలు...**

చిలకలగూడ లో బీ. ఆర్. ఎస్. నేత సతీష్ తదితరులు నిర్వహించిన సమ్మక్క పూజకు సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువ నేత రామేశ్వర గౌడ్ తో పాటు పెద్ద సంఖ్యలో బీ. ఆర్. ఎస్. నాయకులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రి సహాయ నిధి పత్రాల మంజూరు..**

లాలాపేట వినోభనగర్ ప్రాంతానికి చెందిన వేముల రాజేశ్వరి అనారోగ్యానికి గురై ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్సకు రూ. లక్షన్నర మేరకు నిధులను సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ మంజూరు చేయించి శనివారం మోండా మార్కెట్ లోని తన నివాసంలో ఎల్. ఓ. సి. పత్రాలను రాజేశ్వరి కుటుంబ సభ్యులకు అందించారు.



## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి

### అడిషనల్ డీసీపీ నర్సయ్య...

సికింద్రాబాద్, జనవరి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలనీ అడిషనల్ డీసీపీ నర్సయ్య సూచించారు. ఈ మేరకు శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బ్రాహ్మణ బస్తీలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డిసిపి నర్సయ్య పాల్గొని మాట్లాడారు. డిజిటల్ లావాదేవీలు పెరిగిన నేపథ్యంలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, బ్యాంక్ అధికారులు, పోలీసులమని చెప్పి వచ్చే కాల్స్?ను నమ్మవద్దని, ఎవరూ కూడా ఫోన్ ద్వారా ఓటీపీ లేదా పిన్ నంబర్ అడగరని, అలా అడిగిన ఓటీపి లు చెప్పవద్దని స్పష్టం చేశారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే నకిలీ లింక్?లు, లాటరీలు, ఉద్యోగ అవకాశాల పేరిట జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ సామల హేమ పాల్గొని మాట్లాడారు. రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఆన్?లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, లింక్?ల ద్వారా జరిగే మోసాల విషయంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజ్‌లు వచ్చినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. పోలీస్ శాఖ చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని డాక్టర్ హేమ పేర్కొన్నారు. సైబర్ నేరాల నివారణకు పోలీస్ శాఖ చేస్తున్న కృషిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి శశాంక్ రెడ్డి,సిఐ అనుదీప్, బ్రాహ్మణ బస్తీ అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్ర శర్మ, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## చిలకలగూడ శ్రీచైతన్య పాఠశాలలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం

సికింద్రాబాద్, జనవరి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతాఫల్మండి శ్రీచైతన్య స్కూల్? లో చిలకలగూడ పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరితోనూ ఓటిపి లు, బ్యాంక్ వివరాలు, ఏటీఎం పిన్ నంబర్లు, యూపీఐ పాస్?వర్డు పంచుకోవద్దని సూచించారు. పోలీసులు, బ్యాంకులు ఈ తరహా వివరాలు ఎప్పటికీ అడగరని, తెలియని లింకులు, నకిలీ ఉద్యోగ ఆఫర్లు, లాటరీ సందేశాలు, లోన్ యాప్ లింకులపై క్లిక్ చేయవద్దని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వచ్చే అనుమానాస్పద అభ్యర్థనలు, నకిలీ వీడియో కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి "సైబర్ సింబా" గా మారి వారి తల్లిదండ్రుల కు సైబర్ మోసాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎలాంటి సైబర్ నేర ఘటనలు ఎదురైన, వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి శశాంక్ రెడ్డి, ఎస్హెచ్ఓ అనుదీప్, సెక్టర్ ఎస్?ఐ చంద్రయ్య, చిలకలగూడ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.





# విద్యార్థులు ఉన్నత శిఖరాల లక్ష్యాలు ఏర్పరచుకోవాలి...

## ట్రాఫిక్ జేసీ జోయెల్ డేవిస్...

సికింద్రాబాద్, జనవరి 23 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యార్థులు తక్షణ ఆకర్షణలకు లోనుకాకుండా జీవితంలో ఉన్నత లక్ష్య లను ఏర్పరుచుకోవాలని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ డి. జోయెల్ డేవిస్ సూచించారు. ఆన్లైన్ ప్రపంచంలో ఉన్న అనామకత్వం పై అప్రమత్తంగా ఉండాలని, బాధ్యతాయుతంగా, సమానత్వం తో వ్యవహరించాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం బేగంపేటలో సెయింట్ ఫ్రాన్సిస్ మహిళా కళాశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ డి. జోయెల్ డేవిస్ హాజరై మాట్లాడారు. మీ ప్రయాణం ఎప్పుడూ సానుకూ లంగా ఉండకపోవచ్చు. ఆకర్షణలను నియంత్రించండి, గొప్ప లక్ష్యాన్ని పెట్టుకోండి, జీవితంలో ముందుకు సాగండి" అని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. 'భారత దేశ రై తులు' అనే అంశంపై నిర్వహించిన సాంప్రదాయ నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో డబ్ల్యుఈ – హబ్ డైరెక్టర్ అన్నీ విజయ, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి. ఉమా జోసెఫ్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# విద్యతో పాటు విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

## ముద్దశీ మల్లికార్జున్ యాదవ్

కంటోన్మెంట్: జనవరి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యార్థులు విద్యతోపాటు సాంకేతిక నైపుణ్యాన్ని అలవర్చుకోవాలని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తనయుడు యువ నేత ముద్దం మల్లికార్జున్ యాదవ్ అన్నారు. వసంత పంచమిని పురస్కరించుకొని ఓల్డ్ బోయిన్పల్లి మల్లికార్జున కాలనీలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులు ప్రత్యేకంగా తరగతి గదుల్లో నూతనంగా రూపొందించిన రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ ఆజాద్, వివిధ శాస్త్రవేత్తల బొమ్మలతో కూడిన ప్రత్యేక తరగతి గదులను ప్రముఖ సామాజికవేత్త అవేర్నెస్ ట్రైనింగ్ సెంటర్ సయ్యద్ ఖజా మొయినుద్దీన్ హైమద్, పాఠశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డిలతో కలిసి మల్లికార్జున యాదవ్ తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యతోపాటు సాంకేతిక వైజ్ఞానిక అంశాల్లో విద్యార్థులకు శిక్షణ నివ్వడం సంతోషకరమని విద్యార్థుల సైతం ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను చక్కగా చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. బయట ఉన్నాడు ఆయన మున్సిపల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 5, 6 ,7, 8 తరగతుల్లో మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయులు పీసర్ల కల్పన వైస్ ప్రిన్సిపల్, కృష్ణ ఆర్ట్ టీచర్, సామ్యూల్, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు మెడికల్ విద్యను దూరం చేసే కాలేజీల పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

## బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్...




సికింద్రాబాద్, జనవరి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): వేలల్లో ఉన్న ఫీజులను లక్షలకు పెంచి పేద విద్యార్థులకు మెడికల్ విద్యను దూరం చేసే విధంగా కుట్ర పన్నుతున్న ప్రైవేట్ మెడికల్ కళాశాల పై తక్షణమే ప్రభుత్వం కట్టమనమైన చర్యలు తీసుకోవాలని బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్ మాట్లాడారు. టీఏఎఫ్ఆర్సీని అడ్డం పెట్టుకోని ఎ కేటగిరి కన్వీనర్ సీట్ల ఫీజు కేవలం 60 వేల రూపాయలు ఉన్న ఫీజును ఏకంగా 9–15 లక్షల వరకు పెంచే కుట్రలు చేస్తున్న ప్రైవేట్ మెడికల్ కాలేజీలు బిసి,ఎస్సి, ఎస్టీ విద్యార్థులకు దక్కల్సిన మెడికల్ విద్యను దూరం చేసే కుట్ర పనుతున్నారన్నారు. దీని పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రైవేట్ మెడికల్ కళాశాలల మాఫియాను అరికట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రైవేట్ మెడికల్ కాలేజీలలో కనీసపు అర్హతలు లేని ఫేక్ ప్రొఫెసర్లతో టీచింగ్ చెప్పిస్తూ, మౌలిక వసతులు, ల్యాబ్స్ వసతి లేకుండ నడిస్తున్న ప్రైవేట్ మెడికల్ కాలేజిలా యాజమాన్యాల పైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, యధావిధిగా పాత ఫీజు ప్రకారం అరవై వేల రూపాయల ఫీజును కొనసాగించి పేద విద్యార్థులకు న్యాయం చేకూర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం పేద విద్యార్థుల పక్షాన అనులకూలమైన నిర్ణయం తీసుకోకుండ కేవలం ప్రైవేట్ మెడికల్ కాలేజీలా యాజమాన్యల మెప్పు కోసం పనిచేస్తే రాష్ట్ర ప్రభుత్వం పై పెద్ద ఎత్తున్న పోరాటం చేయటానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహేష్, శ్రవణ్, విగ్నేష్, వికాస్,శివ, రాజ్ కుమార్,పవన్, సుభాష్, లక్ష్మణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# రైతు లాభపడితేనే రాష్ట్రం బలపడుతుంది

## రైతులకు లాభదాయక వ్యవసాయం దిశగా అధికారుల సమన్వయ ప్రయత్నం అవసరం...

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి...

సికింద్రాబాద్, జనవరి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): రైతు లాభ పడితేనే రాష్ట్రం బలపడుతుందనీ, రైతులకు లాభదాయక వ్యవసాయం దిశగా అధికారుల సమన్వయ ప్రయత్నం అవసరమని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి సూచించారు. ఈ మేరకు శనివారం హైదరాబాదు బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ విశ్రాంత వ్యవసాయ అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి , మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి మాట్లాడుతూ.."రైతు లాభపడితేనే రాష్ట్రం బలపడుతుందనీ అన్నారు. వ్యవసాయాన్ని ఆధునిక సాంకేతికతతో, తక్కువ ఖర్చుతో, ఎక్కువ దిగుబడి సాధించేలా మార్చాల్సిన అవసరం ఉందనీ సూచించారు. సాయిల్ అనాలసిస్ ఆధారంగా పంటల ఎంపిక, ఎరువుల వినియోగం జరిగితే రైతుకు పెట్టుబడి తగ్గి లాభం పెరుగుతుంది" అని అన్నారు. "నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వమే సమకూర్చి పంపిణీ చేస్తే రైతులు మోసపోవడం ఆగుతుందన్నారు. పంట మార్పిడి, మైక్రో న్యూట్రియెంట్స్ వాడకం, నీటి పొదుపు పద్ధతులు రైతుకు భవిష్యత్తు చూపిస్తాయని పేర్కొన్నారు. తెలంగాణ విశ్రాంత వ్యవసాయ అధికారుల సంఘం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ,.. సాయిల్ హెల్త్ కార్డు తప్పనిసరిగా రైతులకు అందించి, దాని ఆధారంగా ఎరువుల సిఫారసులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్?కు అనుసంధానం చేస్తే యువత వ్యవసాయం వైపు ఆకర్షితులవుతారన్నారు. ఈ సమావేశం ద్వారా రైతును ఇండస్ట్రీతో కనెక్ట్ చేసే దిశగా స్పష్టమైన రోడ్?మ్యాప్ రూపొందించాల్సిన అవసరం ఉందని పలువురు అధికారులు అభిప్రాయపడ్డారు.

# గోపాల మిత్రల వేతనాలు పెంచాలి

## గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడు సింగం రాజు



హైదరాబాద్, జనవరి 24: గోపాల మిత్రల వేతనాలు పెంచి ఆదుకోవాలని గోపాల మిత్ర సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడు సింగం రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ యల్లంముళ్ళ శంబులింగం, ప్రధానకార్యదర్శి మల్లేష్ యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం అసోసియేషన్ కి నూతనంగా ఎన్నికైన ప్రతినిధి బృందం మంత్రులు వాకిటి శ్రీహరి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి ఐఏఎస్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. గోపాల మిత్రుల సమస్యలను పరిష్కరించి తమ బతుకుల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు శ్రీరాములు, వెంకన్న నాయక్, అశోక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ మేయర్ ఆకస్మిక పర్యటన, పలు సమస్యల తనిఖీ



హైదరాబాద్, జనవరి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): నగరంలోని తార్నాక్ డివిజన్ ప్రాంతంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి శనివారం పర్యటించారు. ఈ తనిఖీలో టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో నెలకొన్న పారిశుద్ధ్య లోపాలు, వీధి దీపాల అప్రయోజనకర స్థితి, రోడ్ల దయనీయ పరిస్థితి తదితర మౌలిక వసతుల పై ఓయూ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జగన్, ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు లు పోలీస్ స్టేషన్?కు వచ్చే ప్రజలు సరైన పారిశుద్ధ్య వసతులు లేకపోవడం, పనిచేయని వీధి దీపాల కారణంగా రాత్రి వేళ భద్రతా సమస్యలు తలెత్తడం, చుట్టుపక్కల రోడ్ల దుస్థితి వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి జిహెచ్ఎంసి ద్వారా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. స్పందించిన డిప్యూటీ మేయర్ జిహెచ్ఎంసి అధికారులు, ఉస్మానియా యూనివర్సిటీ అధికారులతో మాట్లాడి, ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలో అవసరమైన పారిశుద్ధ్య పనులు, వీధి దీపాల మరమ్మతులు, రోడ్ల అభివృద్ధి వంటి పనులపై సమగ్రంగా చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఈ సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

**అంగడి బజార్‌లో తాగునీటి సమస్య...**

తార్నాక డివిజన్ పరిధిలోని ఉస్మానియా యూనివర్సిటీ అంగడి బజార్ లో డిప్యూటీ మేయర్, టిటియుసి అధ్యక్షులు ఆకస్మిక పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా అంగడి బజార్ బస్తి వాసులు తమకు సరిపడా తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అంతర్గత రోడ్ల దయనీయ స్థితి వల్ల రోజువారీ జీవనం కష్టంగా మారిందని డిప్యూటీ మేయర్? కు విన్నవించారు. ముఖ్యంగా వేసవి కాలంలో నీటి కొరత తీవ్రతరం అవుతుండటంతో ప్రజలు ప్రైవేట్ ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తోందని తెలిపారు. సమస్యలపై స్పందించిన డిప్యూటీ మేయర్ వెంటనే జలమండలి అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, అంగడి బజార్ బస్తీకి శాశ్వత పరిష్కారంగా ప్రత్యేక తాగునీటి పైప్?లైన్ ఏర్పాటు చేసే ప్రతిపాదనను సిద్ధం చేయాలని ఆదేశించారు. అంతవరకు తాత్కాలికంగా నీటి సమస్యను తగ్గించేందుకు ట్యాంకర్ల ద్వారా నిత్యం తాగునీరు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. సమస్యను ఉస్మానియా యూనివర్సిటీ వైస్? ఛాన్సలర్ దృష్టికి తీసుకెళ్లి, యూనివర్సిటీ పరిపాలన సహకారంతో తాత్కాలికంగా నీటి సరఫరా ఏర్పాట్లు చేయిస్తామని డిప్యూటీ మేయర్ హామీ ఇచ్చారు.

## నకిలీ పత్రాలు తయారుచేసి స్థలాలు విక్రయిస్తున్న నిందితుల అరెస్ట్




సికింద్రాబాద్, జనవరి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓ ఓపెన్ ప్లాట్ కు సంబంధించి నకిలీ పత్రాలు తయారు చేసి స్థలాన్ని అక్రమంగా విక్రయించిన ఘటనపై ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజర పరిచిన ఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యానగర్, మల్లాపూర్‌లో ఉన్న ఓపెన్ ప్లాట్ కు సంబంధించి మృతుడైన శంకర సత్యమోహన్ పేరుతో నకిలీ ఏజిపిఏ, తయారుచేసి ఫోర్జరీ సంతకాలతో ఆస్తిని విక్రయించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలిందన్నారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారులైన చిగుళ్ల రమేష్ (A-1), దయ్యాల కుమార్ (A-2) లను, వారి వద్ద నుండి నకిలీ విక్రయ పత్రాలు, ఏజీపీఏ, జీపీఏ పత్రాలు, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామని,నిందితులను న్యాయస్థానం ముందు హాజరు పరుస్తున్నామన్నారు. ఆస్తి కొనుగోలు చేసే ముందు ప్రజలు అన్ని పత్రాలను జాగ్రత్తగా, సక్రమంగా పరిశీలించి ధృవీకరించు కోవాలని నాచారం పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## యాదగిరిగుట్టలో జనసేన పార్టీ పోటీ

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ తోపాటు భువనగిరి మున్సిపాలిటీల జనసేన పార్టీ తరఫునుండి వార్డు కౌన్సిలర్ అభ్యర్థులను పోటీలో నిలుపుతున్నట్టు యాదగిరిగుట్టలో జనసేన శ్రేణులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు యాదాద్రి భువనగిరి జిల్లా వాలంటరీ మామిడాల రమేష్.. జనసేన పార్టీ నుంచి బరిలో ఉండనున్న యాదగిరిగుట్ట మున్సిపల్ మూడు వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులను శనివారం నాడు ఖరారు చేశారు...జనసేననేత రమేష్ పలువురికి జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మునిసిపల్ ఎన్నికల్లోమా సత్తాచాటి విజయ ఢంకా మోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దూడల శివ, మంద వినోద్, కలకోట ప్రశాంత్, శ్రీకాంత్, గ్యాదపాక అభిరామ్,బీరకాయల లతా దేవేందర్, ప్రశాంత్ దొమ్మాట వెంకటేష్ బెల్లంకొండ నరేష్, మంద అర్జున్, పాల్గొన్నారు...



## సీసీ షరాఫ్ ఆస్పత్రిపై ఆరోపణలు చేయడం సరికాదు

**- 50 ఏళ్లుగా పేద మధ్యతరగతి రోగులకు సేవలు**

**- బంగారం చోరీ ఘటనపై ఖండించిన ఆస్పత్రి యాజమాన్యం**

హైదరాబాద్ జనవరి 24: కాచిగూడ సీసీ షరాఫ్ (టస్ట్) ఆస్పత్రి ఎలాంటి లాభపేక్ష లేకుండా గత 50 ఏండ్లుగా పేద, మధ్య తరగతి రోగులకు అది తక్కువ ధరల్లో సేవలందిస్తూ మన్ననలను పొందుతుందని ఆ ఆస్పత్రి జీఎం పీఎస్ ఎన్ మూర్తి అన్నారు. ఇటీవల హాస్పత్రి లో బంగారం చోరీ ఘటనపై ఖండిస్తూ ఆస్పత్రి యాజమాన్యం విలే కరుల సమావేశం నిర్వహించారు. ఆస్ప త్రి జీఎం (మెడికల్) సోమారెడ్డి, జీఎం (ఫైనాన్స్) శేషాద్రితో పీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ రోగుల సౌకర్యర్థం కోసం సౌత్ ఇండియాలోనే సీసీషరాఫ్ (టస్ట్) ఆస్పత్రి ద్వారా రోగులకు మెరుగైన సేవ లు అందిస్తూ, వారి ఆరోగ్యలను కాపాడు తూ ముందుకు వెలుతున్నట్లు వారు పేర్కొన్నారు. అలాంటి ఆసుపత్రిపై కొంత మంది ఉద్దేశ పూర్వకంగా ఆస్పత్రిపై పనికట్టుకుని బురద జల్లుతున్నారని వారు ఆరోపించారు.

## వివేకానంద నగర్‌లో భూగర్భ డ్రైయినేజీ పనులతో శాశ్వత పరిష్కారం

**జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**



ఎల్ బి నగర్ జనవరి 25(వాయిస్ టుడే): మన్సూరాబాద్ డివిజన్, వివేకానంద నగర్ కాలనీ ఫేస్--2 లో 65.00 లక్షలతో చేపట్టబోయే పనులతో భూగర్భ డ్రైయినేజీ సమస్యకు శాశ్వత పరిష్కారంగా పునరుద్ధరణ పనులను మహేందర్ నాయక్, స్థానిక కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి జి ఎచ్ ఎం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పైపు లైన్ లెవెల్స్ సరిగా లేక తరచూ మురుగు నీరు రోడ్ల పై పొంగిపొర్లి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించేదని, ఇప్పుడు నూతనంగా లైన్ వేయడంతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని అన్నారు. పరిశుభ్రమైన కాలనీ, ఆరోగ్యకరమైన వాతావరణం దిశగా తీసుకున్న ఈ ముందడుగుకు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ కు ధన్యవాదాలు తెలిపారు.

## యువత సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

**టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్**



ఎల్ బి నగర్ జనవరి 25(వాయిస్ టుడే): యువత సేవాగుణం అలవర్చుకొని, సమాజంలో పేదవర్గాలకు సహకారం అందించి ప్రోత్సహించాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తపేట డివిజన్ లోని మోహన్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో,డైనింగ్ షెడ్, కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా మధుయాష్కి మాట్లాడుతూ యువత డ్రగ్స్, మద్యం బారిన పడి జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. విలాసాల వైపు వెళ్లకుండా వైశ్య యూత్ మంచి ఆలోచనలతో ఇలా సేవా కార్యక్రమాలు చేపట్టడం చాలా అభినందనీయమన్నారు. విద్య, వైద్యం ఖరీదుగా మారిన ఈ కాలంలో పేదలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్య, వైద్యం విషయంలో పేదలకు తగిన సహకారం అందించాలన్నారు. తాను కూడా అమెరికా లో ఉద్యోగం చేస్తున్న రోజుల్లో హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేశానని ఈ సందర్బంగా గుర్తు చేశారు.సదరు రెండు పాఠశాలల్లో ఉపాధ్యాయులు చెప్పిన సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామారావు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు ,కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్ సీనియర్ నాయకురాలు నారపరాజు రజిని రావు నాయకులు బొగ్గారపు శరత్ చంద్ర గారు, బొగ్గారపు వరుణ్ , వైశ్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల దేవేందర్ ప్రధాన కార్యదర్శి దైత లక్ష్మణ్, కోశాధికారి వంశీ, మోహన్ నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ దాము మహేందర్ యాదవ్, షరీఫ్, జహంగీర్ బాబా గౌడ్, శ్వేత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పాత గుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి పాత గుట్ట దేవస్థానంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవ ఆహ్వాన మహోత్సవం--2026 కు సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య భక్తి భావాలతో ఘనంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పండితులు, వేద పండితులు బీర్ల అయిలయ్య ప్రత్యేకంగా ఆశీర్వచనాలు అందజేసి, ప్రజాసేవలో, రాజకీయ జీవితంలో ఇంకా మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, భగవంతుడి కృప ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి పాతగుట్ట బ్రహ్మోత్సవాలు భక్తుల విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిన మహోత్సవమని, ఈ పర్వదినాల్లో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తోందని తెలిపారు.



## సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ నియోజకవర్గ ఉపాధ్యక్షురాలిగా రమ్య

సికింద్రాబాద్, జనవరి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): కాంగ్రెస్ సేవాద?ళ్ యంగ్ బ్రిగేడ్ సికింద్రాబాద్ నియోజ?క?వ?ర్గ ఉపాధ్య?క్షురాలిగా మంద ర?మ్య నియ?మితుల?య్యారు. ఈ మేర?కు ఆమెకు గాంధీభ?వ?న్?లో నిర్వ?హించిన కార్య?క్ర?మంలో సేవాద?ళ్ రాష్ట్ర అధ్య?క్షుడు మిద్దెల జితేంద?ర్?, యంగ్ బ్రిగేడ్ రాష్ట్ర అధ్య?క్షుడు తేళ్ల శ్ర?వ?ణ్?కుమార్ లు నియామ?క ప?త్రం అంద?జేశారు. ఈ సంద?ర్భంగా రమ్య మాట్లాడుతూ తమను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో సేవాద?ళ్ బ?లోపేతానికి కృషి చేస్తాన?ని, రాష్ట్రంలో ముఖ్య?మంత్రి రేవంత్?రెడ్డి నేతృత్వంలోని ప్ర?జా ప్ర?భుత్వం అమ?లు చేస్తున్న సంక్షేమ ప?థ?కాల?ను ప్ర?జ?లంద?రికీ అందేలా తన వంతు గా సాయి శక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.


# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

**తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ ముదిరాజ్**



హైదరాబాద్, జనవరి 24:: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతే మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పిటీసీ ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ప్రవీణ్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు ప్రభుత్వం వెళ్ళితే యుద్ధమే జరుగుతుందని ఆయన హెచ్చరించారు. శనివారం కాచిగూడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావనకు తీసుకురాకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. త్వరలోనే బీసీ రిజర్వేషన్ల అమలుపై చర్చించి భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన ఉద్యమ కార్యాచరణ నిర్ణయం తీసుకుంటామని ఆయన ప్రకటించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం అప్పట్లో ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు మాట మార్చి మున్సిపల్ ఎన్నికలకు సన్నాహాలు చేయడం ఆమోదయోగ్యం కాదని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉంటామని ప్రకటించిన రాజకీయ పార్టీలు ఇప్పుడు మాట మార్చుతున్నాయని ఆయన విమర్శించారు. రిజర్వేషన్లు సాధించే వరకు గల్లి నుంచి ఢిల్లీ వరకు బీసీ ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బీసీ నేతలు అభిలాష్ గౌడ్, సాయి ప్రసాద్, కె.ఉమేష్ యాదవ్, డి.శివ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం 25 జనవరి 2026



## డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 24: రానున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా పాల్వంచ పట్టణంలో ఉన్న అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం ఎంపిక చేసిన గదులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు అనుగుణంగా గదుల ఏర్పాటు, స్థల వినియోగం, అంతర్గత ఏర్పాట్లు, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రతి విభాగానికి కేటాయించే గదులను స్పష్టంగా గుర్తించి, నిర్వహణలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ రిసీవింగ్ ప్రక్రియలు క్రమబద్ధంగా జరిగేలా స్థల ఏర్పాట్లు ఉండాలని, కౌంటింగ్ నిర్వహణకు అనువైన విధంగా సరిపడ స్థలం, వెలుతురు, గాలి ప్రసరణ కల్పించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.ం



## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన గన్నవరం విద్యార్థులు

గన్నవరం : రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు గన్నవరం విద్యార్థులు ఎంపికైనట్లు షూటింగ్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ గోగులముడి విజయ్ తెలిపారు. శనివారం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల శివారులో ఉన్న ఏకత్వ ఇంటర్నేషనల్ స్కూల్లో జిల్లా స్థాయి షూటింగ్ బాల్ సబ్ జూనియర్స్ పోటీలు జరిగాయి. వివిధ పాఠశాలల నుంచి 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు రాష్ట్రస్థాయి పోటీలు ఫిబ్రవరి 14 15 తేదీల్లో గుంటూరు జిల్లా సత్తనపల్లి లో జరుగుతాయని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి గన్నవరంలో ఉన్న శ్రీ మల్లికార్జున హై స్కూల్ లో ఏడో తరగతి చదువుతున్న మానికొండ సాయి ప్రశాంత్ జిల్లాస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు. అలాగే బాలురు విభాగంలో చైతన్య స్కూల్లో చదువుతున్న కే హవిష్ రత్న కూడా ఎంపికైనట్లు తెలిపారు. అలాగే బాలికలు విభాగంలో గన్నవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న మానికొండ సాయి సత్య చిన్మాయి కూడా రాష్ట్రస్థాయి షూటింగ్ వాల్ పోటీగలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో షూటింగ్ బాల్ కోచ్ రత్న శేఖర్, హనీష్ పాల్గొన్నారు



## పేదలకు దుప్పట్లు, అన్నదానం

రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ పట్టణానికి చెందిన కీ"శే " అందె రాజ గంగు 11 వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసి, అన్నదానం చేశారు. ఇట్టి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతు, పేదల ఆకలి తీర్చడం, కోసం అన్నదానం మరియు చలికి ఇబ్బందులు పడుతున్న పేదలకు దుప్పట్లు అందించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో భూమయ్య అందె రంజిత్‌లు పాల్గొన్నారు.



## క్యాలెండర్ ఆవిష్కరణ

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలో పలు కార్యక్రమాలకు హాజరైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు , జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ల చేతుల మీదుగా పద్మశాలి సేవా సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా పద్మశాలి కుల బాంధవుల ఐక్యతను కొనియాడారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం యువజన సంఘం అధ్యక్షులు సామల సతీష్, ఆడెపు రాజు సింగం సతీష్, బోమ్మ్మ కంటి నవీన్, అష్టమవాడ పెద్దలు, కట్టెకోల భాస్కర్ దాసరి శ్రీను, శ్రీరాముల వెంకటస్వామి,మరియు కార్యవర్గ సభ్యులు, పద్మశాలి రాష్ట్ర కార్యదర్శి జక్కల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు మన సర్పంచ్..

## సమస్యల పరిష్కారమే ధ్యేయం

### ప్రమాదకరమైన ట్రాన్స్‌ఫార్మర్ల తొలగింపు..

### హర్షం వ్యక్తం చేస్తున్న డబుల్ బెడ్ రూం వాసులు

ముదిగొండ జనవరి 24 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని వనం వారి కృష్ణాపురం గ్రామంలో నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన నాటి నుండి అభివృద్ధి పనుల్లో వేగం పెంచింది. సర్పంచ్ పర్ణకోల సరళా నేతృత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'గడప గడపకు మన సర్పంచ్' కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తిస్తూ, వాటిని సత్వరమే పరిష్కరిస్తున్నారు. డిప్యూటీ సీఎం ప్రత్యేక చొరవ గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా గ్రామంలోని దీర్ఘకాలిక సమస్యలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించడంతో పనులు చకచకా సాగుతున్నాయి.

**ప్రమాదకర ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి..**

గతంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్?ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయని, నివాసితులు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తక్షణమే స్పందించిన సర్పంచ్ పర్ణకోల సరళా, విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి శనివారం వాటిని మార్పించి, నూతన ట్రాన్స్?ఫార్మర్లను ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూం నివాసితులు మాట్లాడుతూ.. సమస్యను విన్నవించిన వెంటనే స్పందించి, ప్రమాదం పొంచి ఉన్న విద్యుత్ తీగలు, ట్రాన్స్?ఫార్మర్లను సరి చేయించినందుకు సర్పంచ్?కు మరియు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే త్వరలోనే గ్రామంలోని మిగిలిన అన్ని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించి, వనం వారి కృష్ణాపురాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని సర్పంచ్ మరియు గ్రామ పాలకవర్గం ధీమా వ్యక్తం చేశారు.





## విద్యా ప్రమాణాల మెరుగుదలే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జనవరి--24 వాయిస్ టుడే: ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందెలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలంలోని పూసాల లోని ఎంపిపిఎస్, పల్లె దవాఖానా ,భూపతి పూర్ లోని కేజీబీవీ, బీసీ బాలుర గురుకుల పాఠశాల, సుల్తానాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తా, గర్రెపల్లి లోని ఎస్సీ రెసిడెన్షియల్ కళాశాలలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,భూపతి పూర్ కేజీబీవీ లోని పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహించి ప్రతి ఒక్కరికి తొంభై శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు.కేజీబీవీ కాంపౌండ్ వాల్, మరమ్మత్తు పనులు పూర్తి చేయాలన్నారు.పూసాల ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రాథమిక విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ చేశారు. ప్రాథమిక విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఎఫ్.ఆర్.ఎస్ విధానం ద్వారా హాజరు నమోదు చేయాలని అన్నారు. పాఠశాలలో ఎఫ్. ఎల్. ఎన్ అమలు పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.గర్రెపల్లి లోని ఎస్సీ రెసిడెన్షియల్ కళాశాలలో జరుగుతున్న పర్యావరణ పరీక్షను కలెక్టర్ పరిశీలించారు. కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని, రాబోయే పబ్లిక్ పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించే విధంగా రెగ్యులర్ స్టడీ అవర్స్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.సుల్తానాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తా నుంచి గట్టెపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు విస్తరణ పనులు సజావుగా నిర్వహించాలని, విస్తరణ లో భాగంగా ఇండ్లు కోల్పోయిన ప్రజలను తరలించి పాత ఇండ్ల కూల్చివేత పనులు రెండు రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ ఆసుపత్రి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన నిధులకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ తాహసిల్దార్ బషీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, ఎం.పీ.ఓ. సమ్మిరెడ్డి, ఆర్ బీ డీఈ రవి కిరణ్, ఏఈ గుణ శేఖర్ రెడ్డి,కేజీబీవి ఎస్.ఓ స్వప్న , ఏఈపిఆర్ ,బీసీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి

రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలో విలేఖరులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని మరియు అట్టి స్థలంలో ఇండ్లు మంజూరు చేయాలని, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కు స్థలం కేటాయించాలని కోరుతు రాయికల్ ప్రెస్ క్లబ్ (జె ఎ సి) సభ్యులు కార్యవర్గం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. రాయికల్ పట్టణం లోని డబుల్ బెడ్ రూమ్ దగ్గర ఖాళీగా ఉన్న దాదాపు రెండు ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఖాళీగా ఉంది . అట్టి భూమిలో అనేక సంవత్సరాల నుండి జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం కోరుతున్నప్పటికీ స్పందన లేదు. అనేక మంది జర్నలిస్టులు స్వంత ఇల్లు లేక అద్దె ఇండ్ల లో కాలం వెళ్లదీస్తున్నాం తమరు స్పందించి ఖాళీగా ఉన్న అట్టి స్థలాన్ని కేటాయించగలరని మరియు ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కొరకు తహసిల్దార్ కార్యాలయం రోడ్ లో ఉన్న బస్టాండ్ వద్ద ఖాళీగా ఉన్న స్థలాన్ని కేటాయించాలని వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతకుంట సాయికుమార్,ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య,కోశాధికారి కడకుంట్లజగదీశ్వర్ ,ఉపాధ్యక్షులు సింగని శ్యామ్ సుందర్ యాచామనేని కిరణ్ బాబు సహా కార్యదర్శి తిరుమల శంకర్ గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్ మాజీ అధ్యక్షులు వాసరి రవి,మాజీ కోశాధికారి మచ్చ శేఖర్ సభ్యులు అందె రంజిత్ తీగుల్ల గోపి ,గన్నవరం గంగాధర్ ఓరగంటి భీమ్ రాజ్ అనుపురంలింబద్రి ఎండి ఇర్ఫాన్ గట్టుపల్లి నరేష్ ,గంట్యాల ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా భరతముని ఆరాధనోత్సవాలు

- ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు.. వైభవంగా నాట్య--సంగీత వేడుకలు
- భక్తి భావంతో కళా ప్రదర్శనలు
- ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమం

ఝరాసంగం జనవరి 24 (వాయిస్ టుడే) : ఝరాసంగం మండలం బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో భారతీయ సాంస్కృతిక నాట్యశాస్త్ర పితామహుడు భరతముని ఆరాధనోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్?కు చెందిన స్వర మహతి కళా పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు భక్తులు, కళాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆశ్రమ పీఠాధిపతులు అవధూతగిరి, సిద్ధేశ్వరానందగిరి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. హైదరాబాద్? వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులు, కళాకారులు భరతమునిని స్మరించుకుంటూ భారతీయ శాస్త్రీయ నృత్య, సంగీత కళలను భక్తి భావంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రదర్శించారు. భరతనాట్యంతో పాటు ఇతర సాంప్రదాయ కళారూపాలను ఆవిష్కరిస్తూ నాట్యశాస్త్రంలోని ఆంగిక, వాచిక, సాత్విక, ఆహార్య అభినయాలను కళాకారులు సుందరంగా ప్రదర్శించారు. చిన్నారులు చేసిన లయాత్మక నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. అన్నమయ్య సంకీర్తనలు, శ్రీ వేంకటేశ్వర స్వామి కీర్తనలు, శాస్త్రీయ సంగీత స్వరాలతో ఆశ్రమ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో ప్రతిధ్వనించింది. ఈ కార్యక్రమంలో ధనశ్రీ మఠాధిపతి వీరేశ్వర శివాచార్య , రాజయోగ ఆశ్రమ పీఠాధిపతి రాజయ్య స్వామి, జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, గ్రామ సర్పంచ్ రాజు, హాజరై కళాకారులను ఘనంగా సన్మానించారు. ప్రముఖ సంగీత కళాకారులు ఆదిత్య కిరణ్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొని వేడుకలను ఏర్పాట్లు చేశారు.



కాంపల్లి వాసు, వైండింగ్ ఇంజన్ ఆపరేటర్, పద్మావతి ఖని



వళ్ళాల సాంబమూర్తి, కోల్ కట్టర్, పద్మావతి ఖని



ఎం. రామ కృష్ణ ప్రసాద్, ఈపి ఫిట్టర్ కమ్ మెకానిక్, వికె కోల్ మైన్స్



చిల్లపల్లి రామకృష్ణ, సర్వేయర్, వికె కోల్ మైన్స్



కుందూరు శ్రీనివాస్ రెడ్డి, కాన్వేయర్ ఆపరేటర్, ఆర్.సి.హెచ్.పి



బి. సురేష్ బాబు, ఎలక్ట్రీషియన్ (ఓసిపి), వికె కోల్ మైన్స్

## ఏరియాలో ఎంపిక అయిన ఉత్తమ అధికారి & ఉద్యోగి (సెంట్రల్ ప్రోగ్రాం) గనుల వారిగా ఉత్తమ ఉద్యోగులు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 24: 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియాకు గాను (సెంట్రల్ ప్రోగ్రాం) కు ఏరియా ఉత్తమ అధికారి గా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం. షాలేం రాజు ఎంపికగా ఉత్తమ ఉద్యోగి గా బి. సురేష్ బాబు, ఎలక్ట్రీషియన్ (ఓసిపి), వికె ఓసి ఎంపిక అయ్యారు. గనుల వారి ఉత్తమ ఉద్యోగులుగా 1) కాంపల్లి వాసు, వైండింగ్ ఇంజన్ ఆపరేటర్, పద్మావతిఖని, 2) వళ్ళాల సాంబ మూర్తి , కోల్ కట్టర్, పద్మావతిఖని, 3) ఎం. రామ కృష్ణ ప్రసాద్, ఈపి ఫిట్టర్ కమ్ మెకానిక్, వికె కోల్ మైన్స్, 4) చిల్లపల్లి. రామకృష్ణ, సర్వేయర్, వికె కోల్ మైన్స్ 5) కుందూరు శ్రీనివాస్ రెడ్డి, కన్వేయర్ ఆపరేటర్, ఆర్.సి.హెచ్.పి ఎంపిక చేయడం జరిగింది. వీరికి జనవరి న రుద్రంపూర్ ప్రొ. జయశంకర్ స్టేడియం నందు ఉదయం 09.30గంటలకు జరుగు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం చేతుల మీదుగా సన్మానం జరుగును. అలాగే కొత్తగూడెం ఏరియా ఉత్తమ అధికారిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం. షాలేం రాజుకిఉత్తమ ఉద్యోగి గా బి. సురేష్ బాబు, ఎలక్ట్రీషియన్ (ఓసిపి), వికె ఓసి కి సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ ఫంక్షన్ లో జరుగు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో సింగరేణి కాలరీస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డి. కృష్ణ భాస్కర్ ఐఎఎస్ చే సన్మానం జరుపబడును.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**రాయికల్ పట్టణంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు**

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు**

**పాల్గొన్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



రాయికల్( వాయిస్ టుడే): జగిత్యాల జిల్లాలోని రాయికల్, మున్సిపల్ పరిధిలోని మహిళా స్వశక్తి సంఘాల సభ్యులకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాల పంపిణి కార్యక్రమం నిర్వహించి 42 మహిళా సంఘాలకు 11,29,571 రూపాయల జంబో చెక్కు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి చెక్కు అందజేశారు అలాగే సెంట్రల్ లైటింగ్ సిస్టం డ్రైనేజీ వ్యవస్థ రీలింగ్ వాల్ పార్క్ మరియు ఓపెన్ జిమ్ వంటి 7.20 కోట్ల కోట్ల అంచనా తో ఐదు రకాల పనులకు శంకుస్థాపన చేశారు

ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... జగిత్యాల నియోజకవర్గ రాయికల్ మున్సిపల్ పరిధిలో మా మహిళా సోదరీమణులు, మా చెల్లెల్లు, మా అక్కలు, మా తల్లులు సుమారు 11,29,571 రూపాయల వడ్డీ రాయితీ మా మహిళా సంఘ సోదరీమణులకు మేలు జరిగే కార్యక్రమం రాయికల్ మున్సిపల్ కు సంబంధించిన సుమారు 7 కోట్ల 20 లక్షల విలువగల పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. మహిళా సోదరీమణుల ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజాపాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మన తెలంగాణ రాష్ట్ర మహిళా సోదరీమణులను

ఇందిరా మహిళా శక్తి ద్వారా తెలంగాణ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంలో భాగంగా మహిళలను ఆర్థికంగా, వ్యాపార పరంగా మరియు అన్నిరకాలుగా ముందంజలో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన ఈరోజు అమలు చేస్తున్న సందర్భంగా మొదటి సంతకం తెలంగాణ రాష్ట్రంలో అమలుచేస్తున్న పథకం ఉచిత బస్సు మహిళలు రాష్ట్రంలో ఎక్కడికి ప్రయాణించిన ఉచితంగా ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరంగా ఉంది.

తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను విద్య,వైద్యం మరియు మహిళాభివృద్ధికి ఇస్తుంది. మహిళలను ఆర్థికంగా అభివృద్ధిచేయాలనే ఉద్దేశ్యంతో అన్నిరకాల పథకాలను మహిళల పేరుమీదనే అమలు చేస్తుంది. ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు ,సన్న బియ్యం , మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం , 200 యూనిట్ల ఉచిత కరెంట్ ,సోలార్ పవర్ ప్లాంట్ లు ,పెట్రోల్ బంక్ , మహిళలకు వడ్డీ లేని ఋణాలు,అద్దెకు బస్సులు, ఉచిత స్కూల్ యూనిఫామ్స్ అందిస్తుంది . మహిళలకు కు నైపుణ్య శిక్షణ ,సమావేశ నిర్వహణ కోసం, 5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం చేపట్టి త్వరలో ప్రారంభం కాబోతున్నదని అన్నారు.

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. రాయికల్ పట్టణ మహిళా సంఘాలకు 11,29,571 రూపాయల వడ్డీలేని రుణాలు పంపిణీ అదేవిధంగా రాయికల్ మున్సిపల్ కు 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలియజేస్తూ ఈరోజు 7.20 లక్షల రూపాయల పలు అభివృద్ధి పనుల కొరకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే గా గెలిచిన నుండి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో

గత ప్రభుత్వం లోని సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ప్రజా ప్రభుత్వంలో నూతన పథకాలు ప్రజలకు మరింత చేరువ చేయడంలో భాగస్వాముడిని అవుతానని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ.. రాయికల్ పట్టణ మహిళా సంఘాలకు 11,29,571 రూపాయల వడ్డీలేని రుణాలు పంపిణీ అదేవిధంగా రాయికల్ మున్సిపల్ కు 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు కూడా జిల్లాలో అనేక కార్యక్రమాలు చేస్తున్నారని అందువలన రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇదే ఉత్సాహంతో మహిళా సంఘాలు మరిన్ని కార్యక్రమాలు చేపట్టి వృద్ధి చేందాలని కోరారు.

మున్సిపల్ అభివృద్ధి కి నిధులు మంజూరు చేసినందుకు వివిధ స్థాయి ప్రజా ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు.

వడ్డీ లేని రుణాలు అందించినందుకు మహిళలు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళాభివృద్ధి కి తోడ్పడుతున్న రాష్ట్ర ముఖ్య మంత్రి కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, ఆర్డీవో మధు సూదన్, మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, ఎంపిడివో, మహిళా సంఘం సభ్యులు, వివిధ స్థాయి ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## తాళాలు వేసిన ఇండ్లను టార్గెట్ చేసిన దొంగ అరెస్ట్




## ఏడు తులాల బంగారం రికవరీ

ఝరాసంగం జనవరి 24 (వాయిస్ టుడే): జహీరాబాద్ పట్టణంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి ఏడు తులాల బంగారు ఆభరణాలను రికవరీ చేసినట్లు, వాటి విలువ సుమారు 11 లక్షలుగా అంచనా వేస్తున్నట్లు జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్ తెలిపారు.

గురువారం సాయంత్రం జహీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.జహీరాబాద్ సీఐ శివలింగం, ఎస్ఐ వినయ్‌కుమార్ నేతృత్వంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, అల్గోల్ క్రాస్ వద్ద మహిఫిల్ హోటల్ సమీపంలో ఒక వ్యక్తి పోలీసులను చూసి పరారీకి ప్రయత్నించాడని, వెంటనే అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా అతని పేరు మహమ్మద్ ఇర్ఫాన్?గా గుర్తించినట్లు తెలిపారు. రామ్‌నగర్‌లో నివాసముండే ఇర్ఫాన్ దురలవాట్లకు బానిసై, పగటి పూట తాళాలు వేసి ఖాళీగా ఉన్న ఇండ్లను టార్గెట్‌గా తీసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నాడని డీఎస్పీ పేర్కొన్నారు. రామ్‌నగర్‌లో రెండు ఇండ్లలో, నాగులకట్టా వద్ద ఒక ఇంటిలో తాళాలు పగలగొట్టి దొంగతనాలు చేసినట్లు ఇర్ఫాన్ విచారణలో ఒప్పుకున్నాడు. మునుపూ దొంగతనాల కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చిన చరిత్ర ఇర్ఫాన్?కు ఉందని తెలిపారు. చాకచక్యంగా దొంగతనాలు చేస్తున్న నిందితుడిని పట్టుకుని విలువైన బంగారు ఆభరణాలను రికవరీ చేసినందుకు సీఐ శివలింగం, ఎస్ఐ వినయ్‌కుమార్. సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

# పందిళ్ళలో జి 5 టౌన్షిప్ ఆధ్వర్యంలో నిఘా నేత్రాల ఏర్పాటు

**సీసీ కెమెరాలు అనేది గ్రామం యొక్క మంచి చెడును నిర్దేశిస్తాయి ఎసిపి సదానందం..**

**జి 5 టౌన్ షిప్ వారిని సన్మానించిన సర్పంచ్ తోడేటి రమేష్...**



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతి నిధి జనవరి 24 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిళ్ళ గ్రామంలో స్టేజ్ దగ్గర సీసీ కెమెరాలను జి ఫైవ్ టౌన్షి ప్ వారి సహకారంతో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసీబీ సదానందం హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్ ఎస్ఐ లక్ష్మారెడ్డి హాజరయ్యారు వారు మాట్లాడుతూ నిఘా నేత్రాలు అనే ప్రతి గ్రామంలో ఉండాలని సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి కృషిచేసిన సర్పంచ్ కు పాలకవర్గానికి మరియు ముఖ్యంగా స్త్ర5 టౌన్షిప్ వారికి కృతజ్ఞతలు తెలిపారు సీసీ కెమెరాలు అనేవి గ్రామంలో మంచి చెడును నిర్దేశిస్తాయని తెలియజేశారు అంతేకాకుండా మంచి క్వాలిటీతో డిజిటల్ క్వాలిటీతో టౌన్షిప్ వారుమంచి కెమెరాలను అందజేశారని తెలియజేశారు గ్రామంలో దొంగతనాల నుండి రక్షణ కొరకు మరియు రోడ్డుపై ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఎలా జరిగింది వెహికల్ తో జరిగిందా లేదా స్వయంగా జరిగిందా అనే కోణంలో చాలా కేసులలో సీసీ కెమెరాలు అనేవి ప్రముఖ పాత్ర పోషిస్తాయని తెలియజేశారు అంతేకాకుండా మన పరిధి దాటి కూడా వివిధ ప్రాంతాల అధికారులకు కూడా సీసీ కెమెరాల ద్వారా ఇక్కడ ఏం జరుగుతుందో ఇక్కడ జరిగిన ప్రమాదంపై పూర్తి సమాచారం ఉంటుందని తెలియజేశారు. సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ సీసీ కెమెరాలు అందరూ ఏర్పాటు చేసుకోవాలని మనం 50 లక్షలు పెట్టి ఇల్లు కట్టుకుంటామని దానితోపాటు 5000 లోపు తక్కువ ధరతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే మనం ఫంక్షన్ వెళ్ళినప్పుడు ఊర్లకు వెళ్ళినప్పుడు మన ఇంటి దగ్గరికి ఎవరు వస్తున్నారఎవరు వెళ్తున్నారుదొంగతనానికి వచ్చారా ఇలాంటి సమాచారం సీసీ కెమెరాలు లో ఉంటుందని కాబట్టి ప్రతి వాడలో ప్రతి వీధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా తోడేటి రమేష్ మాట్లాడుతూ గ్రామంలో కొన్ని రోజులుగా రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్నాయని వాటి నివారణకు మరియు ఊరులో ప్రజలకు ఏ అసౌకర్యం కలవకుండా దొంగతనాల నివారణ మరియు అపరిచిత వ్యక్తుల నుండి కాపాడుకోవడానికి పందిళ్ళ గ్రామ పోలీస్ అధికారి నరేష్ కు చెప్పడంతో అతను పై అధికారుల దృష్టికి తీసుకోవడంతో వారు స్పందించి టౌన్షిప్ వారి సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు ఈ సందర్భంగా గ్రామ పోలీసు అధికారి నరేష్ ను ఎసిపి సదానందం సీఐ శ్రీనివాస్ ఎస్ఐ లక్ష్మారెడ్డి అభినందించారు అంతేకాకుండా పందిళ్ళ గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జి 5 టౌన్షిప్ యాజమాన్యం శ్రీనివాస్ రెడ్డి సతీష్ సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి ఉపసర్పంచ్ సంపత్ రెడ్డి వార్డు సభ్యులు పోలవేణి మహేష్ తాడూరి రేణుక ఆలుమల్ల రాజశేఖర్ పద్మ శంకర్ రెడ్డి మేకల శ్రీకాంత్ అజయ్ వేముల సుజాత దిండిగల పద్మ ఉప్పరపల్లి తిరుపతి సతీష్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## బొప్పనపల్లి సర్పంచ్ అమృత్ అంగన్వాడీ విద్యార్థులకు యూనిఫారమ్ పంపిణీ

ఝరాసంగం జనవరి 24 (వాయిస్ టుడే): ఝరాసంగం మండల కేంద్రమైన బొప్పాన్?పల్లి గ్రామంలో నూతన సర్పంచ్ అమృత్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్ర విద్యార్థులకు యూనిఫారమ్?లను పంపిణీ చేశారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల హాజరు, శ్రేయస్సును పెంపొందించే లక్ష్యంతో యూనిఫార్ముల పంపిణీ చేపట్టినట్టు సర్పంచ్ అమృత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అనిల్ పాటిల్, ఉప సర్పంచ్ రాములు, అంగన్వాడీ టీచర్ వసంతలక్ష్మి, మండల మైనారిటీల అధ్యక్షులు సయ్యద్ షకీల్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలయ్య, వార్డ్ మెంబర్ ప్రవీణ్, ఫీల్డ్ అసిస్టెంట్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ పురపాలక సంఘ పరిధిలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**పురపాలక సంఘంపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం**

**గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడమ్ లింగమూర్తి..**



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 24 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పురపాలక సంఘ పరిధి రాబోయే ఎన్నికల్లో భాగంగా హుస్నాబాద్ పురపాలక సంఘ 20 వార్డుల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందన్నారు. కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని పట్టణ ఓటర్లను కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ప్రతి కాలనీలో ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, రేషన్ కార్డులు,చీరలు పంపిణి, సీసీ రోడ్లు ఇచ్చామన్నారు. ఎల్లమ్మ చెరువు పల్లె చెరువు సుందరీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయని, రాబోయే రోజుల్లో హుస్నాబాద్ పట్టణాన్ని స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో అభివృద్ధి దిశలో నడిపిస్తామని కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మ,వల్లపు రాజు, భూక్య సరోజన, కాంగ్రెస్ నాయకులు చిత్తారి రవీందర్ ఎండి హసన్ పూదరి వరప్రసాద్, వెల్దండి వెంకటరమణ, కేశవేణి రమేష్, బూరుగు కిష్టస్వామి, బత్తుల రవీందర్ పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్, నాయిని రజిత, గట్టు రాములు, బాలయ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించడం సరికాదు

**నూజివీడు ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అనూష**

హనుమాన్ జంక్షన్ లోని ఇటీవల నూతనంగా ప్రారంభించిన మెడివ్యాలీ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ లో శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఉచిత వైద్యశిభిరాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన అనూష ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోట్లాది రూపాయలు వ్యయం చేసి గ్రామీణ ప్రాంతంలో మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ నిర్మించటం అభినందించదగ్గ విషయమన్నారు. గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యాన్ని పేదల వద్దకు తీసుకువెళుతున్న మెడివ్యాలీ మేనేజింగ్ డైరెక్టర్ పంచకర్ల చక్రవర్తిని అభినందించారు.ఈ శిభిరం లో ప్రత్యేకంగా బి.ఎం డి, మరియు విటమిన్ డి 3 పరీక్షలు చేశారు. అలాగే సుగర్ పేషేంట్స్ కి నరాల సమస్యను సులభంగా గుర్తించేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ తో పరీక్షలు నిర్వహించారు.ఈ శిబిరంలో బి ఎం. డి, పరీక్షలు 276 మంది, డి 3 పరీక్షలు 127 మంది, న్యూరోపతి టెస్ట్ లు 276 మంది వినియోగించుకున్నారు. మెడివ్యాలీ మేనేజింగ్ డైరెక్టర్ చక్రవర్తి పశీచకర్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిభిరం లో డాక్టర్ శ్రీవర్ధన్,డాక్టర్ శ్రీవల్లి, డాక్టర్ పంచకర్ల సుధ పరీక్షలు నిర్వహించారు.అలాగే జెనరల్ మేనేజర్ పోలిశెట్టి వీరజ్యోతి,ఆపరేషన్స్ మేనేజర్ కొప్పర్తి మహేష్, మార్కెటింగ్ మేనేజర్ నాగేశ్వరరావు ఇతర సిబ్బంది పాల్గొని తమ అమూల్యమైన సేవలను అందించారు.

## సాగర్ సందర్శించిన రిటైర్డ్ హై కోర్ట్ న్యాయమూర్తి



నాగార్జునసాగర్, జనవరి, 24: వాయిస్ టుడే ప్రతినిధి: అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను శనివారం నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి వి. రాజగోపాల్ రెడ్డి తన మిత్రులతో కలసి సందర్శించారు. విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి ని డుమనూరు కోర్ట్ సూపర్డెంట్ శర్మ, ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డిలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరు బుద్ధవనం చేరుకొని బుద్ధ చరిత వనములోని బుద్ధుని పాదాల వద్ద వందనం సమర్పించిన తర్వాత బుద్ధ చరితవనం, ధ్యానవనం, స్తూ పవనాలను వీక్షించారు. మహాస్తూపం సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలను తెలిపే లఘు చిత్రాన్ని తిలకించిన అనంతరం ధ్యాన మందిరంలో బుద్ధజ్యోతులను వెలిగించారు. వీరికి బుద్ధవనం ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర బుద్దవనం బ్రోచర్లను అందజేసి బుద్ధవనం కండువాళతో సత్కరించారు. అనంతరం వీరు టూరిజం లాంచీలో నాగార్జున కొండను చేరుకొని నాగార్జునకొండ మ్యూజియాన్ని సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ డ్యాం వివరాలను, నాగార్జునకొండ మ్యూజియం, బుద్ధవనం చారిత్రక విశేషాలను తెలియజేశారు. వీరితోపాటు కోర్టు సిబ్బంది ఖాలిక్,నిరంజన్,శివ తదితరులు ఉన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
ఆదివారం 25 జనవరి 2026



## అంగన్వాడి సెంటర్లో మన ఊరు మనబడి కార్యక్రమంలో ఈ సి సి ఈ డే...

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 24: జగిత్యాల జిల్లా మెటుపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో మన ఊరు మనబడి కార్యక్రమంలో ఈ సి సి ఈ డే నిర్వహించడం జరిగింది. ఈ సి సి ఈ డే అంశాలను పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. పిల్లలతో చేయించే దృశ్యాల గురించి తల్లిదండ్రులకు వివరించి ఇంటి వద్ద పిల్లలతో చేయించాలని పిల్లలకు మంచి విషయాలు అలవాటు చేసే మంచి అలవాట్లు నేర్చుకుంటారని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భిణులు బాలింతులు,పిల్లలు తల్లులు హెచ్ఎం కృష్ణ,సుమలత,ఆశ వర్కర్ సునీత, అంగన్వాడి ఎస్ భూదేవి ఆయాలు బావాయి మంగళ పాల్గొన్నారు.



## వైభవంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలు

### విద్యార్థులకు ఆట వస్తువుల పంపిణీ

ముదిగొండ మండలం జనవరి 24 వాయిస్ టుడే : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జన్మదినాన్ని పురస్కరించుకొని ముదిగొండ మండల పరిధిలోని పలు గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా న్యూ లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఎల్లప్పుడూ ప్రజా సేవలో ముందుంటారని, వారి పుట్టినరోజును పురస్కరించుకొని విద్యార్థుల చదువుతో పాటు శారీరక దృఢత్వం కోసం ఆట వస్తువులు పంపిణీ చేయడం సంతోషదాయకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు:ఈ సేవా కార్యక్రమంలో సర్పంచ్ సలీమా ఖాసింబాబు, మాజీ ఎంపీటీసీ కిరణ్ మాధవి, పాల్గొని విద్యార్థులకు స్వయంగా క్రీడా పరికరాలను అందజేశారు. వీరితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

### జిల్లా ఎస్పీ మహేష్ బి గితే.

రాజన్న సిరిసిల్ల జిల్లా;జనవరి 24 (వాయిస్ టుడే): ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధమని,ఓటు హక్కును వినియోగించుకోవడం మన అందరి బాధ్యత అని జిల్లా ఎస్పీ అన్నారు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం రోజున జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అధికారులు సిబ్బందితో కలసి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశం లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవా లని ప్రతి ఎన్నికలలో తమ ఓటు హక్కును విధిగా వినియోగించు కోవాలని సూచించారు.ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయ వచ్చన్నారు. ప్రపంచ దేశాలలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం కలిగిన భారత దేశం లో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత పౌరులుగా మనందరి పైనా ఉన్నదన్నారు. ప్రజలను చైతన్యం చేయడం, వారికి ఓటు విలువ గురించి అవగాహన కల్పించడం ద్వారా ప్రజలంతా ఓటర్లుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,సి.ఐ లు రవి, నాగేశ్వరరావు, ఆర్.ఐ లు మధుకర్,యాదగిరి,ఎస్.ఐ లు,పోలీస్ కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కష్టపడ్డ కార్యకర్తలకు అండగా ఉంటా..!

**గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది**

**క్రింది స్థాయి నుంచి వచ్చా...**
**కార్యకర్తల కష్టం తెలుసు...**

**జగిత్యాల పరిణామాలను**
**అధిష్టానవర్గం పరిశీలిస్తుంది**

**ఓటమిపాలైన తనకు మద్దతుగా**
**జీవన్ రెడ్డి నిలిచారు**

### జీవన్ రెడ్డి సూచించిన హామీలను అమలు చేస్తా

### రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



రాయికల్( వాయిస్ టుడే): కిందిస్థాయి కార్యకర్త నుండి వచ్చా తనకు కార్యకర్తల కష్టం విలువ తెలుసని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం కమిషన్ల కోసం రాష్ట్రాన్ని అప్పులపలు చేసిందని ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని పరిస్థితి నుండి ప్రజాపాలనలు ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందుతున్నాయన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే కలిసే పరిస్థితి లేకుండే అని ప్రజా పాలల్లో కార్యకర్త కూడా ముఖ్యమంత్రిని కలిసే వెసులుబాటు కల్పించిందన్నారు. మహాలక్ష్మి పథకం అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందని తెలిపారు. జీవన్ రెడ్డి సూచించిన మాదికుంట అభివృద్ధి, జగన్నాథ్ పూర్ వంతెనకు శంకుస్థాపన, ప్రభుత్వ ఆసుపత్రి స్థలం అన్యక్రాంతం కాకుండా ఏర్పాటు, ఫైర్ స్టేషన్ మంజూరు వంటి హామీలను అమలు చేద్దాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జగిత్యాల పరిణామాలను గ్రహిస్తుందని, సీనియర్ కార్యకర్తలకు వెన్నంటి ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు మున్సిపల్ ఎన్నికల్లో సీట్లు ఇచ్చేందుకు పార్టీ అధిష్టాన వర్గం ఖచ్చితమైన వైఖరీతో ఉందన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి చొరవతోనే తాను మంత్రి అయ్యాయని కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అందుకు తానే నిదర్శనమన్నారు.చివరిదాక మంత్రి వర్గంలో తన పేరు లేదని చివరి నిమిషంలో తాను పడ్డ కష్టాన్ని గ్రహించి పార్టీ పెద్దలు తనకు మంత్రి పదవి కట్టబెట్టారని తెలిపారు.కార్యకర్తలు అధైర్యపడవద్దని మనకు మంచి రోజులు వస్తాయని చెప్పారు.పార్టీ కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి మున్సిపల్ ఫీఠంపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసేదాక పని చేయాలన్నారు.రాయికల్ మాదిగ కుంట అభివృద్ధికి కృషి చేస్తనని హామి ఇచ్చారు.జీవన్ రెడ్డి విజ్ఞప్తితో జగన్నాథ్ పూర్ బోర్నపల్లి బ్రిడ్జి మంజూరుకు తను మొదటి సంతకం చేసానన్నారు.

### కార్యకర్తల శ్రమ ఫలితంతోనే ప్రభుత్వం ఏర్పడింది

**... యూనివర్సల్ అభివృద్ధి ..వ్యక్తిగత అభివృద్ధి కాదు**
**... మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

జెండా మోసిన కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రభుత్వం అండగా నిలవాలని కార్యకర్తల శ్రమ ఫలితంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. కొంతమంది అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పనిచేస్తున్నానని అనడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం అన్ని నియోజకవర్గ, మున్సిపాలిటీల అభివృద్ధికి యూనివర్సల్ గా పథకాలను నిధులు కేటాయిస్తుందన్నారు.అభివృద్ధి అంటే నిరుపయోగంగా ఉన్న రాయికల్ ,జగిత్యాల్, బీర్పూర్ ఫిల్టర్ బెడ్ కు ఒక్కొక్క దానికి ఐదు కోట్లు చొప్పున 15 కోట్లు నిధులు, సిసి రోడ్లకు 10 కోట్లు, జగన్నాథ్ పూర్ బ్రిడ్జికి 17 కోట్లు, ధర్మపురి గోదావరి పరివాహ ప్రాంతానికి శుద్ధికి 25 కోట్లు, మాదిగ కుంట శుద్ధికి 6 కోట్లు, గతం లో బోర్నపల్లి బ్రిడ్జికి 70 కోట్లు నిధులు తీసుకురావడం అభివృద్ధి అంటారన్నారు. విద్య ప్రాధాన్యమిస్తూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లు రాష్ట్రవ్యాప్తంగా 100 అనుమతి ఇచ్చారని మనకు కూడా వచ్చిందన్నారు. ఏ సి డి నిధులతో తాను రాయికల్ పట్టణంలో నీటి కొరత ఉన్న సుమారు 6 వార్డులకు నీరు అందించేందుకు కృషి చేశానన్నారు. మాయకుంట శుద్ధి చేసేందుకు అంచనా విలువలు చేపట్టానని తెలిపారు.

ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు గాజెంగి నందయ్య,పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మాజీ జెడ్పిటిసి గోపి మాధవి రాజరెడ్డి, మాజీ కౌన్సిలర్ మ్యా కల అనురాధ, మహిళ అధ్యక్షురాలు మమత,గుర్రం మహేందర్ గౌడ్,సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మాలవత్ ప్రసాద్, ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,పట్టణ అధ్యక్షులు నాగరాజు, నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య,కడకుంట్ల నరేష్,షాకీర్,మున్నుు,రాకేష్,కొత్తపెల్లి గోపాల్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల్లో పద్మశాలీలకు ప్రాతినిధ్యం కల్పించాలి

### పట్టణ పద్మశాలి అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు

హుజూర్ నగర్ జనవరి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలో పద్మశాలి సంఘ భవనశీ నందు పట్టణ పద్మశాలి సంగం అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు అధ్యక్షతన మునిసిపల్ ఎన్ని కల సన్నాహక సమావేశం సమావేశం నిర్వహించారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు మాట్లాడుతూ రాబోయే హుజూర్నగర్ మున్సిపల్ ఎన్నికల్లో పద్మశాలీలకు సరియైన ప్రాతినిధ్యం కల్పిస్తూ రెండు వార్డుల్లో కౌన్సిలర్లుగా పోటీ చేయుటకు అవకాశం కల్పించాలని తెలిపారు. అంతేకాకుండా హుజూర్నగర్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయు పద్మశాలీలకు హుజూర్నగర్ పట్టణ పద్మశాలీలందరూ ఒక్కతాటిపై ఉండి వారిని ఈ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించుటకు మీమందరం కంకణ బద్ధులమై ఉన్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో పద్మశాలీలు కౌన్సిలర్లుగా పోటీ చేయు అవకాశాన్ని వదులుకోకుండా, ప్రజలకు సేవ చేసే భాగ్యం ఈ మున్సిపల్ ఎన్నికల ద్వారా దక్కుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ పట్టణ పద్మశాలి ప్రధాన కార్యదర్శి గంజి శివ, కోశాధికారి నామని చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు ది కొండ లక్ష్మీనారాయణ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు నామని కుమారస్వామి, శ్రీరామ్ వెంకన్న, జల్లా సత్తయ్య, హుజూర్నగర్ పట్టణ పద్మశాలి సంఘ ఉపాధ్యక్షులు కలకుంట్ల సైదులు, ది కొండ వెంకటేశ్వర్లు, గుర్రం శ్రీనివాస్, కొండ రాజేంద్రప్రసాద్, ప్రచార కార్యదర్శి పిండిప్రోలు కోటేశ్వరరావు,మునిని రామయ్య, మునిని శంబయ్య, చిన్నం నవీన్, నరేష్, మునిని వెంకటేశ్వర్లు, గజవెల్లి వెంకటేశ్వర్లు, నామని మధు, బోల్లా వెంకటేశం, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు హుజూర్ నగర్‌కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక

### కర్ల రాజేష్ లాకప్ డెత్ బాధ్యులపై చర్యలకు డిమాండ్



హుజూర్ నగర్ జనవరి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): కోదాడకు చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటన సూర్యాపేట జిల్లాలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనకు బాధ్యులైన పోలీసు అధికారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ, నేడు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు, పద్మశ్రీ పురస్కార గ్రహీత మందకృష్ణ మాదిగ శనివారం కర్ల రాజేష్ మృతి పై పద్మశాలి భవనంలో అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమావేశంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎం.ఎస్.పి నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎం.ఎస్.పి జాతీయ నాయకులు సొట్ట నరేంద్ర బాబు మాదిగ, యాతాకుల రాజన్న మాదిగ మరియు జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ, రాజేష్ మృతికి కారణమైన పోలీసులపై కేవలం బదిలీలతో సరిపెట్టకుండా, వారిని వెంటనే సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.అస్తిత్వ పోరాట యోధుడు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తున్నట్లు వారు తెలిపారు. ముఖ్యంగా హుజూర్ నగర్ నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల నేతలు,ప్రజా సంఘాల ప్రతినిధులు,విద్యార్థి, యువజన, మహిళా సంఘాలు,కార్మిక సంఘాల నేతలు మరియు మేధావులు ఈ అఖిలపక్ష సమావేశానికి భారీ సంఖ్యలో తరలివచ్చి, దళిత యువకుడి మృతికి న్యాయం జరిగేలా మద్దతు తెలపాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ, ఎం.ఎస్.పి రాష్ట్ర నాయకులు మంద నర్సింహ, నియోజకవర్గ ఇంచార్జి బచ్చలకుర ప్రసాద్ మాదిగ, సీనియర్ నాయకులు ఇంజమురి మల్లన్న, చింత్రాల నాగయ్య, చిత్రాల బాలచంద్రుడు, ఒగ్గు విశాఖ, మట్టంపల్లి మండల అధ్యక్షులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్‌లో బీజేపీ ఎన్నికల శంఖారావం

### కాంగ్రెస్ రెండేళ్ల పాలన - ప్రజలకు మిగిలింది శూన్యం.. బీజేపీ ఘాటు విమర్శలు

## కాంగ్రెస్ వైఫల్యాలపై ధ్వజమెత్తిన బీజేపీ



హుజూర్ నగర్ జనవరి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో హుజూర్ నగర్ పట్టణంలో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ సమరశంఖం పూరించింది. శనివారం పట్టణ కేంద్రంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, ఎన్నికల ఇన్చార్జి నూకల నరసింహారెడ్డి హాజరై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, ఇతర హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. పట్టణంలో కనీస మౌలిక వసతులు కల్పించలేకపోయారని, ప్రజలను ఇందిరమ్మ ఇండ్లు, మోడల్ కాలనీల పేరుతో మోసం చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా పట్టణ ప్రజలకు ఎంతో అవసరమైన పాత బస్టాండ్ ఆధునీకరణను పక్కన పెట్టేశారని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపాలిటీలకు వస్తున్న నిధులన్నీ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నవే. ప్రధాని మోదీ నాయకత్వంలోని కేంద్ర నిధులతోనే పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయి" అని వారు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో అన్ని వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు పోటీ చేస్తారని, మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుని హుజూర్ నగర్?ను రాష్ట్రంలోనే నెంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ఓటర్లు ఎన్నికల స్టంట్లను నమ్మవద్దని, నిరంతరం ప్రజల కోసం కష్టపడే బీజేపీ కార్యకర్తలకు ఒక అవకాశం ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల కో-కన్వీనర్ రంగరాజు రుక్మారావు, వేల్పుల సుధాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతలపూడి ఉమామహేశ్వరరావు, ఎన్నికల కన్వీనర్ ఆకుల బిక్షమయ్య గౌడ్, కో-కన్వీనర్ చిత్తలూరి సోమయ్య, ప్రముఖ న్యాయవాది పిడమర్తి చంద్రయ్య, బెల్లంకొండ నరేష్, సోమగాని ప్రదీప్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి,కుందూరు కోటిరెడ్డి, మేళ్లచెరువు లక్ష్మణ్, ఇంటి రవి, కంటు నాగరాజు, చుక్క హరీష్, కొల్లోజు నాగేంద్ర చారి, బల్వంత్ సింగ్, గుండా నాగరాజు, కొప్పెర సాయి, రంగనాథ్, మురళి, కల్లూరి నితిన్ తదితర బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# ఎనిమిది మంది మావోయిస్టుల లొంగుబాటు

**కమీషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం అంబర్ కిశోర్ ఝా, IPS., ఎదుట 08 మంది మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ మావోయిస్టుల లొంగుబాటు**

**లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు తెలంగాణ ప్రభుత్వం అందించే పునరావాస పథకం కింద లభించే ఫలితాలను అందచేస్తాం.**



పెద్దపల్లి జిల్లా: జనవరి. 24 (వాయిస్ టుడే) గోదావరిఖని: ఈ రోజు అనగా, .24.01.2026 తేదీన నిషేదిత ఝా× మావోయిస్టు పార్టీకి చెందిన ఎనిమిది మంది మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ సభ్యులు రామగుండం కమిషనరేటు పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్నటువంటి వివిధ రకాల సహాయ సహకారాలు మరియు లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని, తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని, కమీషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం ఎదుట కమిషనరేటు కార్యాలయంలో లొంగిపోయారు.

లొంగిపోయిన మావోయిస్టు సభ్యుల వివరములు: మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ వంటి విభాగాల్లో క్రియాశీలకంగా పని చేశారు. వీరు ప్రధానంగా ఛత్తీస్?గఢ్ రాష్ట్రం బీజాపూర్ మరియు తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహించారు. వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 1. ధర్మాజీ శ్రీకాంత్, తండ్రి: భీమయ్య, వయస్సు: 33 సంవత్సరాలు, ప్రస్తుతం నివాసం: ఇటిక్యాల వాశూ చీ/శీ చెగ్యాం గ్రామం, వెల్గటూర్ మండలం, జగిత్యాల జిల్లా.

2019 నుండి ఝా× (మావోయిస్టు) కోరియర్?గా పనిచేశాడు. 2024లో వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు అయ్యాడు. జైలు నుండి విడుదలైన అనంతరం మళ్లీ తిరిగి ఛత్తీస్?గఢ్?లో పార్టీలో చేరి, పార్టీ మెంబర్?గా ప్రమోషన్ పొందాడు. కంకనాల రాజిరెడ్డి, ఆజాద్, దామోదర్ వంటి సీనియర్ మావోయిస్టు నాయకులకు కొరియర్?గా పనిచేశాడు. 2. పొడియం కాములు, వయస్సు: 30 సంవత్సరాలు, మిలీషియా కమాండర్. స్థానిక మిలీషియా సమీకరణ మరియు నాయకత్వంలో కీలక పాత్ర పోషించాడు. 2024 లో దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్ట్ అయినాడు, మరల 2025 లో విడుదలై తన కార్యకలాపాలను కొనసాగించాడు. 3. ముడియం జోగ, వయస్సు: 25 సంవత్సరాలు, చైతన్య నాట్య మండలితో సంబంధం కలిగి, సాంస్కృతిక ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నాడు. 4. కుంజం లక్కె (స్త్రీ), వయస్సు: 23 సంవత్సరాలు, పార్టీ మెంబర్. భద్రు ఆధ్వర్యంలో పనిచేసింది. ఆంధ్ర ఎన్?కౌంటర్?లో తప్పించుకుంది. ఆ ఎన్?కౌంటర్?లో వరంగల్?కు చెందిన మాచెర్ల యేసోబు ఏ జగన్ (=జవీ) చనిపోయాడు. 5. మోడం భీమ, వయస్సు: 30 సంవత్సరాలు, మిలీషియా సభ్యుడు. మావోయిస్టు కి స్థానిక సహాయక కార్యకలాపాల్లో పాల్గొన్నాడు. 6. కుంజం ఉంగా, వయస్సు: 28 సంవత్సరాలు, ఈూణ కమాండర్. స్థానిక గూడాచర్య సమాచారం సేకరణ మరియు లాజిస్టిక్స్ బాధ్యతలు నిర్వహించాడు. 7. ముడికం సుక్రం, వయస్సు: 25 సంవత్సరాలు, మిలీషియా సభ్యుడు. స్థానిక ప్రాంత కార్యకలాపాలతో సంబంధం కలిగి ఉన్నాడు. 8. ముడియం మంగు, వయస్సు: 50 సంవత్సరాలు, మిలీషియా సభ్యుడు, జంగిల్ కమిటీ.

శ్రీకాంత్ ఒక్కడే తెలంగాణ కి చెందినవాడు, మిగిలిన వాళ్ళందరూ ఛతీస్ ఘడ్ రాష్ట్రం , బీజాపూర్ జిల్లా, గంపుర్ గ్రామం, గాంగేలురు పోలీస్ స్టేషన్ పరిధికి చెందినవారు. మీ ఊరికి రండి! మావోయిస్టులకు పోలీస్ వారి ఆహ్వానం!!లి

రామగుండం కమిషనరేటు పోలీసు శాఖ తరుపున, అజ్ఞాతములో ఉన్న మావోయిస్టులను జన జీవన స్రవంతి లోకి రావాలిసినది గా కోరుచున్నాము. తెలంగాణ మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి రావాలని, తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాము. అజ్ఞాత మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి వచ్చినట్లయితే, తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టులకు ఇచ్చే పునరావాస పథకాలు మరియు ఇతర సహాయ సహకారాలు అందిస్తుంది. వారు స్వతంత్రంగా జీవించే విధంగా ప్రభుత్వం వారికి అన్నివిధాల తోడ్పాటును అందిస్తుంది. లొంగిపోయిన సభ్యులకు జీవనోపాధి పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని ప్రతిఫలాలను అందజేయడానికి రామగుండం కమిషనరేటు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది అని హామీ ఇస్తున్నాం. ప్రస్తుత సమాజంలో యువత చైతన్యవంతంగా వ్యవహరిస్తున్నది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు వారు దూరంగా ఉంటున్నారు. మావోయిస్టు పార్టీలోకి రిక్రూట్మెంట్ పూర్తిగా తగ్గిపోయింది. చదువుతున్న వారు ఎవరు మావోయిస్టు పార్టీలోకి వెళ్ళడం లేదు. అజ్ఞాతం లో ఉన్న అదిలాబాద్ మరియు కరీంనగర్ జిల్లా మావోయిస్టులు కూడా వారి గ్రామాలకు తిరిగి రావాలని కోరుతున్నాం. ఈ సమావేశం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్ లు రాజేంద్ర ప్రసాద్, భీమేష్, ఆర్ ఐ శేఖర్, ఆర్ ఎస్ ఐ లు వెంకట్, శివ, తదితరులు పాల్గొన్నారు.



## రాంనగర్ మున్నూరు కాపు సంక్షేమ సంఘ భవనం ప్రారంభం

**బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోనే కరీంనగర్ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాం**

**మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్.**

కరీంనగర్,జనవరి 24(వాయిస్ టుడే): బిఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కేటాయించిన నిధులతో నిర్మించిన రాంనగర్ మున్నూరు కాపు సంక్షేమ సంఘ భవనాన్ని మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ తో కలసి వారు ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కరీంనగర్ నగరానికి 1600 కోట్ల రూపాయలు తీసుకువచ్చి అభివృద్ధి చేశానన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కరీంనగర్కు రెండు రూపాయలు కూడా కేటాయించలేదని విమర్శించారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో కరీంనగర్ యువతకు ఉపాధి లభించాలని ఉద్దేశంతో మానేర్ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును చేపట్టానని,ఆ ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆపేయడం చాల బాధాకరం అన్నారు.ప్రభుత్వం మారగానే అభివృద్ధి ఆగిపోయిందని కరీంనగర్ గడ్డి దీపంగా మారిందన్నారు. రానున్న నగరపాలక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశకర్,స్థానిక డివిజన్ మాజీ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, దిండిగాల మహేష్, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్ , నాయకులు మిడిదొడ్డి నవీన్ ,కాపు కులస్తులు డివిజన్ వాసులు పాల్గొన్నారు.

## ఎస్టి భవన్ మంజూరు చేపించినందుకు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపిన గిరిజన సర్పంచులు



కోనరావుపేట 24 జనవరి (వాయిస్ టుడే)బీ గిరిజన ఆత్మగౌరవ భవనాన్ని మంజూరు చేసిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్‌కి కృతజ్ఞతగా పుష్పగుచ్ఛం అందించి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ తండా గ్రామ సర్పంచ్ నరేష్ నాయక్ గోవిందరావుపేట తండా సర్పంచ్ తిరుపతి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,జనవరి 24 (వాయిస్ టుడే): 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని, "అరైవ్ అలైవ్ అవగాహనా కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డీజీపీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అరైవ్ అలైవ్ కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా అమలు అవుతోందని తెలిపారు. వాహనదారులు వ్యక్తిగత భద్రత పాటిస్తూనే, ఇతరులను కూడా చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో పాల్గొన్న వారికి పోలీస్ శాఖ తరపున హెల్మెట్లను పంపిణీ చేశారు.కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ గతేడాది గణాంకాలను వివరించారు. గత ఏడాది కమిషనరేట్ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో 200 మంది మరణించగా, అందులో 40 శాతం (80 మంది) టూ వీలర్ వాహనదారులే.మరణించిన వారిలో 90 శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డు భద్రతా నియమాలను తూచా తప్పకుండా పాటిస్తే 90 శాతం ప్రమాదాలనునివారించవచ్చుని, ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం, అడిషనల్ డీసీపీలు వెంకటరమణ,భీంరావు, ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరిస్వామి,ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు,సృజన్ రెడ్డి, తిరుమల్ మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన సిద్దార్థ సంస్కృతి ఉత్సవాలు




కరీంనగర్,జనవరి 24(వాయిస్ టుడే):పట్టణంలోని సిద్దార్థ పాఠశాల 30 వ అన్యువల్ ప్రోగమ్ సిద్దార్థ సంస్కృతి ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి,స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాజరయ్యి మాట్లాడుతూ లాభాపేక్ష లేకుండా దాసరి నరసింహ రెడ్డి 30 సంవత్సరాల క్రితం పాఠశాలను ప్రారంభించి నిర్విరామంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం అహర్నిశలు ప్రయత్నం చేస్తున్న పాఠశాల యాజమాన్యం కృషిని అభినందించారు.ఈ తరంలో విద్యార్థులకు టెక్నాలజీ ఉపయోగించి విద్య నేర్పుతూ భావి పౌరులను తయారు చేస్తున్నందుకు పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.సిద్దార్థ పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పట్టణంలో 30 సంవత్సరాల క్రితం తెలుగు మీడియం పాఠశాల ప్రారంభించి అంచెలంచెలుగా ఇంగ్లీష్ మీడియం పాఠశాలగా అప్ గ్రేడ్ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి విద్యా వ్యవస్థలో వచ్చే మార్పులకు అనుగుణంగా పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నగరంలోని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పూరెల్ల సరోజ మధు, అనుచరులు కాంగ్రెస్‌లో చేరిక



కరీంనగర్,జనవరి24(వాయిస్ టుడే): 62 డివిజనలకు చెందిన దంపతులు పూరెల్ల సరోజ మధు,200 మంది అనుచరులతో పాటు 36,27 డివిజన్లకు చెందిన వారు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం, కరీంనగర్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు,సుడ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,ఆర్టిఏ నెంబర్ పడాల రాహుల్,అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల హయాంలో అనేక అవినీతి, అక్రమాలు జరిగాయని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు ఆకర్షితులై బిఆర్ఎస్,బిజెపి పార్టీలను వీడి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.పూరెల్ల సరోజ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి బి ఆర్ ఎస్ పార్టీలో ఉన్నాను,దాంట్లో మహిళలకు ప్రాధాన్యత లేదు, కాంగ్రెస్ పార్టీ మహిళలకు పెద్దపీట వేస్తుందని తెలిసి నా డివిజన్ ప్రజల కోరిక మేరకు ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని,నా డివిజన్లో ఎవరికి ఏ ఆపద వచ్చిన సహాయం చేయడానికి నేను ముందు వరసలో ఉంటా అని,బంపర్ మెజార్టీతో గెలిచి వస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి తాజ్,మల్లికార్జున రాజేందర్, శ్రావణ్ నాయక్,మూల రవీందర్ రెడ్డి,అబ్దుల్ రెహమాన్,చర్ల పద్మ,ఉప్పరి విశాల్,కమ్రుద్దీన్ పాల్గొన్నారు.



## జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం

చిగురుమామిడి, జనవరి 24 (వాయిస్ టుడే): జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ అలువాల శంకర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగింది. ఈ వైద్య శిబిరంలో విద్యార్థుల సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు, బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి పరిశీలనలు చేపట్టారు. ూచీవీ స్వరూప మరియు ఆశ కార్యకర్త సంధ్య విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, అవసరమైన వైద్య సూచనలు, ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. బాలికల ఆరోగ్యం, పోషణ, వ్యక్తిగత శుభ్రత వంటి అంశాలపై విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అలువాల శంకర్ మాట్లాడుతూ, "బాలికల ఆరోగ్యం మెరుగుపడితేనే సమాజం ఆరోగ్యవంతంగా ఎదుగుతుంది. బాలికల శారీరక–మానసిక అభివృద్ధికి ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయి" అని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని హర్షాతిరేకాలతో స్వాగతించారు. బాలికల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో ఈ ఉచిత వైద్య శిబిరం కీలక పాత్ర పోషించిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కానవేణి జితేందర్, వార్డు సభ్యులు కానవేణి రజినీకాంత్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాధిక్ మసరత్ అలీ తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.




## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత..
## - రోడ్ భద్రత పై విద్యార్థులకు అవగాహన

**హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు**

హుజురాబాద్ జనవరి 24 (వాయిస్ టుడే): జాతీయ రహదారి భద్రత మాసోత్సవం సందర్భంగా శనివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద విజ్ఞాన్ స్కూల్ పిల్లలతో ర్యాలీ నిర్వహించారు. హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు మరియు హుజురాబాద్ పట్టణ సీ ఐ కరుణాకర్ నేతృత్వంలో ఈ సందర్భంగా హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు మాట్లాడుతూ....రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా పాఠశాలలో రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యత, హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగం, జీబ్రా క్రాసింగ్ ద్వారా రోడ్డు దాటడం, వేగ నియంత్రణ అవసరం వంటి అంశాలపై వివరించారు. చిన్న వయసులోనే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. విద్యార్థులతో నినాదాలు, పోస్టర్ ప్రదర్శన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి రోడ్డు భద్రత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. "విద్యార్థులే భవిష్యత్తు రోడ్డు వినియోగదారులు. వారిలో ఇప్పుడే భద్రతా అలవాట్లు పెంపొందిస్తే సమాజం సురక్షితంగా మారుతుంది" అన్నారు. అనంతరం హుజురాబాద్ సీఐ కరుణాకర్ గారు మాట్లాడు హెల్మెట్ ధరించండి – ప్రాణాలను కాపాడుకోండి", "అతివేగం ప్రమాదకరం", మరియు "మద్యం సేవించి వాహనం నడపరాదు" వంటి ప్లకార్డులతో విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనల పట్ల వాహనదారులకు అవగాహన కల్పించడం మరియు రహదారి ప్రమాదాల సంఖ్యను తగ్గించడం ఈ ర్యాలీల ప్రధాన లక్ష్యం. ముఖ్య ఉద్దేశ్యం ట్రాఫిక్ నిబంధనల పట్ల వాహనదారులకు అవగాహన కల్పించడం మరియు రహదారి ప్రమాదాల సంఖ్యను తగ్గించడం ఈ ర్యాలీల ప్రధాన లక్ష్యం.ప్రదర్శనలు న్ని ప్రాంతాల్లో విద్యార్థులు ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాధాన్యతను వివరిస్తూ వీధి నాటకాలు మరియు 'రోడ్ సేఫ్టీ' డెమోలు నిర్వహిస్తున్నారు ప్రతిజ్ఞ ర్యాలీ అనంతరం విద్యార్థులందరూ తాము ట్రాఫిక్ నియమాలను పాటిస్తామని, ఇతరులను కూడా ప్రోత్సహిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నారు.